# ప్రజా తపన
prajathapana.com
News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 186 శనివారం 02 సెప్టెంబర్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# ఒకే దేశం..ఒకే ఎన్నిక

## రామ్ నాథ్ కోవింద్ కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1**



ఒకే దేశం..ఒకే ఎన్నిక. ఎన్నో ఏళ్లుగా బీజేపీ ఈ నినాదం వినిపిస్తోంది. జమిలీ ఎన్నికల నిర్వహణపై కసరత్తులు చేస్తోంది. సాధ్యాసాధ్యాలపై చాలా చర్చలు జరిపిన తరవాత చివరకు ఓ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రత్యేకంగా ఓ ప్యానెల్‌ని ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 18-22 వరకూ ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు పిలుపునిచ్చిన కేంద్రం...జమిలి ఎన్నికలపై చర్చించేందుకు సిద్ధమవుతోంది. కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో రిటైర్డ్ జడ్జ్‌లు, మాజీ కేబినెట్ సెక్రటరీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తితో పాటు రిటైర్డ్ ఎలక్షన్ కమిషనర్, నిపుణులు ఉంటారు. ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్‌ని ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. దీంతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్, యునిఫామ్ సివిల్ కోడ్ బిల్‌నీ ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. అయితే...అధికారికంగా ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన రాలేదు. ఇప్పటి వరకూ అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు వేరువేరుగా జరుగుతున్నాయి. సాధారణంగా రాష్ట్రాల్లో ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతాయి. ఒకవేళ ఈ

02

# చంద్రుడిపై వైబ్రేషన్స్ రికార్డు!

**బెంగళూరు, సెప్టెంబర్ 1:**



భూమిద ప్రకంపనలు వస్తే భూకంపం అంటారు. అదే చంద్రుడి మీద ప్రకంపనలు వస్తే..? ప్రస్తుతానికి చంద్రకంపం అనుకుందాం. ఇలాంటి ఓ యాక్టివిటీని ఎక్స్ పీరియన్స్ చేశాయి చంద్రుడి సౌత్ పోల్ దగ్గర్లో ఉన్న చంద్రయాన్ - 3లోని విక్రమ్ ల్యాండర్, ప్రగ్యాన్ రోవర్. ఆగస్టు 26న వచ్చిన ఈ ప్రకంపనలను ల్యాండర్, రోవర్ రెండూ నమోదు చేశాయి. ల్యాండర్ లో ఉన్న ఓ పేలోడ్ ఇన్‌స్ట్రుమెంట్ ఫర్ ది లూనార్ సెసిమిక్ యాక్టివిటీ (ఐఎల్ఎస్ఏ)ఈ ప్రకంపనలను రికార్డు చేసింది. ఈ పేలోడ్ చంద్రుడిపైన దిగిన మొదటి మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్స్ టెక్నాలజీ ఆధారిత ఇన్‌స్ట్రుమెంట్ అని ఇస్రో ఓ ప్రకటనలో తెలిపింది. ఇది ల్యాండర్, రోవర్ కొంత వైబ్రేషన్స్ కు గురవడాన్ని రికార్డు చేసిందని తెలిపారు.ఇవి నేచురల్ గా వస్తాయా లేదా ఏదైనా విపత్తా అనేది ఇన్వెస్టిగేట్ చేస్తున్నామని ఇస్రో తెలిపింది. ల్యాండర్ తో పాటు రోవర్ లోనూ ఈ కదలికలను గుర్తించినట్లు సెస్మోగ్రాఫ్ ను ఇస్రో 'ఎక్స్'లో పోస్ట్ చేసింది.ఇస్రో ప్రకటన మేరకు.. ఈ ఐఎల్ఎస్ఏ ఆరు హై-సెన్సిటివిటీ యాక్సిలెరోమీటర్ల క్లస్టర్‌ను కలిగి ఉంది. వీటిని సిలికాన్ మైక్రోమషినింగ్ ప్రాసెస్ ఉపయోగించి దేశీయంగా తయారు చేశారు. కోర్ సెన్సింగ్ ఎలిమెంట్ అనేది దువ్వెన నిర్మాణంలో ఉండే ఎలక్ట్రోడ్‌లతో కూడిన స్ప్రింగ్-మాస్ సిస్టమ్‌ను కలిగి ఉంటుంది. బాహ్యంగా వచ్చే వైబ్రేషన్స్ స్ప్రింగ్ యొక్క కదలికలకు దారితీస్తాయి. ఫలితంగా కెపాసిటెన్స్‌లో మార్పు వస్తుంది.. ఇది వోల్టేజ్‌గా మారుతుంది. సహజంగా ఏర్పడే గ్రౌండ్ వైబ్రేషన్స్ (చంద్రకంపాలు), వాటి

02

# తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పాకిస్తాన్



## పాక్ చరిత్రలో తొలిసారి రూ.300 దాటిన పెట్రోల్, డీజిల్ ధరలు

**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 1**


ఓవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు రాజకీయ అనిశ్చితితో పాక్ ప్రజలు అల్లాడిపోతున్నారు. తినడానికి తిండి లేక, ఉపాధి లేక ఆకలితో అలమటిస్తున్నారు. దీనికి తోడు ధరల పెరుగుదల ఆ దేశ ప్రజలకు శాపంగా మారుతోంది. విద్యుత్ చార్జీల భారంతో ఇప్పటికే అల్లాడుతున్న పాక్ ప్రజలను ఇప్పుడు ఇంధన ధరలు కూడా పట్టి పీడిస్తున్నాయి. పాక్ చరిత్రలో తొలిసారిగా పెట్రోల్, డీజిల్ ధరలు రూ.300 మార్కును దాటాయి.ప్రధాని అన్వరుల్ హక్ కకర్ నేతృత్వంలోని ఆపద్ధర్మ ప్రభుత్వం గురువారం పెట్రోల్ ధర లీటరుకు రూ.14.91, డీజిల్ (హై-స్పీడ్) ధర రూ.18.44 మేర పెంచింది. దీంతో, లీటరు పెట్రోల్ ధర రూ.305.36కు చేరుకోగా, డీజిల్ ధర రూ.311.84ను తాకింది.ఇప్పటికే విద్యుత్ బిల్లుల పెంపుపై దేశంలో ప్రజలు పెద్ద ఎత్తున నిరసనకు దిగిన విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్రజలు తమ విద్యుత్ బిల్లులను తగలబెట్టారు. డిస్కమ్ సంస్థల అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీశారు. ఇక ప్రజలపై ధరల భారాన్ని తగ్గించేందుకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలించట్లేదు.దశాబ్దాలుగా ఎన్నడూ లేని విధంగా పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇటీవలే ఆర్థిక సంస్కరణలతో పాకిస్థాన్ ద్రవ్యోల్బణం ఆల్‌టైం గరిష్ఠ స్థాయికి చేరింది. ఫలితంగా పాకిస్థానీ రూపాయి కూడా క్రమంగా

02

# చైనా కొత్త మ్యాప్ రిలీజ్ పై భారత్ కు బాసటగా నాలుగు దేశాలు

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 1**





ఇటీవల చైనా రిలీజ్ చేసిన కొత్త మ్యాప్ పై నిరసనలు వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, లడాఖ్ ప్రాంతాలను తమ దేశంలోనే ఉన్నట్లు చైనా తన మ్యాప్‌లో చూపించింది. దీంతో పాటు మరికొన్ని దేశాల భాగాలను తమ భూభాగంగా చిత్రీకరించింది. దక్షిణ చైనా సముద్ర భూభాగాన్ని కూడా చైనా తమ మ్యాప్‌లో పొందుపరిచింది. దీన్ని వియత్నాం ఖండించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ కార్యాలయం ఓ ప్రకటనను రిలీజ్ చేసింది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో చైనా విస్తరణను గుర్తించడం లేదని పిలిప్పీన్స్ తెలిపింది.

02

# ఆర్ 5 జోన్ పై సుప్రీం కోర్టులో ఏపీకి ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1**



అమరావతి ఆర్ 5 జోన్ విషయంలో ఏపీ సర్కార్ కు సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ కు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో స్టే వస్తే.. ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని ప్రభుత్వం అనుకుంది. కేసు నవంబర్ కు వాయిదా పడటంతో అప్పటి వరకూ ఆర్ 5 జోన్ లో ఇళ్ల నిర్మాణం ప్రారంభించే

02



# చంద్రబాబు కు ఆదాయపన్ను శాఖ షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్ సెప్టెంబర్ 1**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడుకు .. ఆదాయపన్ను శాఖ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల నుంచి చంద్రబాబు నాయుడుకు సుమారు 118 కోట్లు ముడుపుల రూపంలో ముట్టినట్లు ఐటీ శాఖ ఆరోపించింది. చట్టం ప్రకారం ఆ సొమ్ము అప్రకటిత ఆదాయంగా పేర్కొన్నది. బోగస్ సబ్ కాంట్రాక్టు సంస్థల ద్వారా చంద్రబాబు ముడుపులు పొందినట్లు ఆదాయ పన్ను శాఖ అధికారులు ప్రాథమిక ఆధారాలు సేకరించారు.ఈ కేసులో చంద్రబాబు అభ్యంతరాలను తిరస్కరించిన తర్వాత.. ఆగష్టు 4వ తేదీనే హైదరాబాద్ ఐటీ సెంట్రల్ సర్కిల్ కార్యాలయం సెక్షన్ 153అ కింద ఈ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. షాపూర్జి పల్లోంజి (ఎస్ పి సి ఎల్), ఎల్ అండ్ టి సంస్థల నుంచి సబ్ కాంట్రాక్టుల ద్వారా ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫోనిక్స్‌న్రాఖ్డ పౌర్ ట్రేడింగ్ అనే సబ్ కాంట్రాక్టు సంస్థ ద్వారా నగదు మళ్లింపు జరిగినట్లు తేలింది.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు వాటర్ ప్లాంట్ వితరణ,

**చిత్తూరు:(ప్రజాతపన ) సెప్టెంబర్ 1**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగువకణతలచెరువు, యాదమరి మండలం ఉన్నత పాఠశాల కు పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు 15000 రూపాయలు విలువ చేసే వాటర్ ప్లాంట్ ను వితరణ గా ఇచ్చారు... బదిలీ పొందిన కూడా పాఠశాల అభివృద్ధి కోసం కృషచేస్తున్న పూర్వ ప్రధానఉపాద్యాయులు పార్థసారథి సార్ దంతులిద్దరికీ కి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి సార్ గారు మరియు ఉపాద్యాయులు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు...ఈ కార్యక్రమం లో ఉపాద్యాయులు



మధుసూధన్ సార్,కిరణ్ సార్ బాలసుబ్రమణ్యం,మణీ ,శ్రీరంగలక్ష్మీ , గిరిబాబు, ఉమాదేవి. మరియు గ్రామస్థులు నాగరాజు, నరసింహులు ,చంద్రశేఖర్,మొదలైన వారు పాల్గొనడం జరిగింది..

## ఒకే దేశం..ఒకే ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్ పాస్ అయితే..రాష్ట్రాలకు, లోక్‌సభ నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. ఈ బిల్ పాస్ అవ్వాలంటే కచ్చితంగా రాజ్యాంగ సవరణ తప్పనిసరి. లోక్‌సభ సభ్యుల్లో 67% మంది, రాజ్యసభ సభ్యుల్లో 67% మందితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలో 50% మంది సభ్యులు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చు భారీగా తగ్గుతుందని చెబుతోంది కేంద్రం. అంతే కాదు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు వీలవుతుందని వివరిస్తోంది. ఇదే సమయంలో యునిఫామ్ సివిల్ కోడ్ బిల్‌నీ ప్రవేశపెట్టాలని భావిస్తోంది మోదీ సర్కార్. ఎన్నికలకు ముందే ఈ హామీని నెరవేర్చుకోవాలని గట్టిగానే ప్రయత్నిస్తోంది. అయితే...దీనిపై ఇప్పటికే విపక్షాలు మండి పడుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఊఅఅ బిల్‌పై స్పందించారు. కేంద్రం డ్రాఫ్ట్ బిల్ తీసుకొస్తోందని,ఈ బిల్‌పై పూర్తి స్థాయిలో చర్చ జరగాల్సిన అవసరముందని తేల్చి చెప్పారు. అందులో ఎలాంటి నిబంధనలున్నాయో ఎవరికీ తెలియదని, ఏ వర్గం వాళ్లు ఈ కోడ్ వల్ల నష్టపోతారన్నది చూడాల్సి ఉందని అన్నారు. ఇక మహిళా రిజర్వేషన్ బిల్ 90వ దశకం నుంచి పెండింగ్‌లో ఉంది. పార్లమెంట్‌లో చాలా సందర్భాల్లో ఈ బిల్ ప్రవేశపెట్టినా...పాస్ అవ్వలేదు. అయితే...ఈ మధ్య మళ్లీ దీనిపై చర్చ మొదలైంది. ఃఖీూ ఓఒఅ కవిత ఈ డిమాండ్ వినిపిస్తున్నారు. ఢిల్లీలో ఒకరోజు దీక్ష కూడా చేశారు. మరి కొన్ని పార్టీలూ డిమాండ్ చేశాయి. ఈ క్రమంలోనే కేంద్రం ఈ బిల్‌ని ప్రవేశపెట్టనుందన్న ఊహాగానాలు ఆసక్తి పెంచుతున్నాయి.

## ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఆర్థిక సహాయం అందజేత..

**గుత్తి (ప్రజాతపన ) సెప్టెంబర్ 1**

మండలం బేతాపల్లి గ్రామంలో 2017 లో అనారోగ్యంతో మృతి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త సూర్యకాంత్ రెడ్డి , బేతాపల్లి కి వచ్చి నివాళు లర్పించి,సూర్యకాంత్ రెడ్డి భార్య నీలవతి గారికి కూతురు వివాహాన్ని కి ఆర్థిక సహాయం చేస్తాము అన్ని మాటనిచ్చారు ,అ మాట ప్రకారం శుక్రవారం నీలావతి వారి కుమార్తె నందిని కి గుత్తి మార్కెట్ యార్డు నందు గుత్తి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బిశ్రీనివాస్రెడ్డి 50,000 రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న



గుత్తి మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, గుత్తి మాజీ మార్కెట్ యార్డు చెర్మాన్ మల్లయ్య యాదవ్, బేతాపల్లి మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర రెడ్డి, బేతాపల్లి నాయకుడు గంగిరాజు, మున్సిపల్ కౌన్సిలర్ వి.వరదరాజులు, మండల బూత్ కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి, నాయకులు,తురకపల్లి నాగరాజు, పగడాల శ్రీనివాస్ లు,చికెన్ వెంకటేష్,జక్కల చెరువు గోపాల్,భాస్కర్ ,మోహన్,

## చంద్రుడిపై వైబ్రేషన్స్ రికార్డు!

(మొదటిపేజీ తరువాయి)

ఇంపాక్ట్, ఆర్టిఫిషియల్ ఈవెంట్స్ ద్వారా జెనరేట్ అయ్యే గ్రౌండ్ వైబ్రేషన్స్ ను కొలవడం ఐఎల్ఎస్యే ప్రాథమిక లక్ష్యం. ఆగస్టు 25, 2023న రోవర్ నావిగేషన్ సమయంలో నమోదైన వైబ్రేషన్‌లు ఈ చిత్రంలో చూపించాము. ఇంకా, ఆగష్టు 26, 2023న రికార్డ్ చేసిన నేచురల్ గా అనిపించే ఈవెంట్ కూడా ఉంది. ఈ పరిణామానికి సంబంధించి కచ్చితమైన మూలాలను ఇన్వెస్టిగేట్ చేస్తున్నాం.ాం పేలోడ్‌ని ప్రైవేట్ ఇండస్ట్రీస్ మద్దతుతో బెంగళూరులోని లాబొరేటరీ ఫర్ ఎలక్ట్రో, ఆప్టిక్స్ సిస్టమ్స్ (ఒఇూా)లో తయారు చేశారు. చంద్రుడి ఉపరితలంపై ఐఎల్ఎస్యే పని చేసేలా ఈ వ్యవస్థ పని చేయడం కోసం దీన్ని బెంగళూరులోని ఉడుపి రామచంద్రరావు శాటిలైట్ సెంటర్ (ఊఖీూఅ) అభివృద్ధి చేసింది" అని ఇస్రో ప్రకటన విడుదల చేసింది.ఇస్రో నేడు ఓ స్పెషల్ వీడియోను విడుదల చేసింది. ప్రజ్ఞాన్ రోవర్ వీడియోని షేర్ చేసింది. చంద్రుడి ఉపరితలంపై రోవర్ అటూ ఇటూ కదులుతున్న వీడియోని ట్విటర్‌లో పోస్ట్ చేసింది. ఈ వీడియోలో రోవర్ 360 డిగ్రీల కోణంలో తిరుగుతోంది. సేఫ్ రూట్‌ని చూసుకుంటూ ముందుకు కదులుతుండటాన్ని గమనించవచ్చు. ఇందులో రోవర్ డ్యాన్స్ చేస్తున్నట్టుగా ఉంది. ఈ వీడియోపై ఇస్రో చాలా పొయెటిక్‌గా స్పందించింది. రోవర్ చంద్రుడిపై తిరుగుతుంటే చిన్న పిల్లాడు చందమామపై ఆడుకుంటున్నట్టుగా ఉందని ట్వీట్ చేసింది

## తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పాకిస్తాన్

(మొదటిపేజీ తరువాయి)

దిగజారిపోతోంది. దీంతో సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను భారీగా పెంచాల్సి వచ్చింది. గత మంగళవారం నాటి ముగింపు 304.4తో పోలిస్తే, దేశ కరెన్సీ డాలరు మారకంలో 305.6 వద్ద ట్రేడవుతోంది. పాకిస్థాన్ గత కొంత కాలంగా తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న విషయం తెలిసిందే.

## ఆర్ 5 జోన్ పై సుప్రీం కోర్టులో ఏపీకి ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం లేదు. హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో కీలక అంశాలు ఉన్నాయి. అమరావతి ఆర్5 జోన్‌లో చేపట్టే ఇళ్ల నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీం ఉత్తర్వుల ప్రకారం పేదలకు ఇస్తున్న పట్టాలు అంతిమ తీర్పునకు లోబడి ఉంటాయని హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. స్థలం ఇవ్వడానికి మాత్రమే అనుమతి గానీ కట్టడానికి కాదనిస్టం చేసింది. అదే సమయంలో ప్రభుత్వం తామే నిర్ణయించిన భూమి విలువ రూ. 345 కోట్లు సీఆర్డీయే కు చెల్లించలేదని హైకోర్టు ధర్మాసనం మరో కారణంగా తెలిపింది. మూడో కారణంగా మొత్తం ఖర్చు 1500 - 2000 కోట్లు ...స్థలాలు/ ఇల్లు...తీర్పు వ్యతిరేకంగా వస్తే ఎవరు దీనికి భాధ్యత ? వహిస్తారని ప్రశ్నించింది. ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తుంటే కోర్టు చూస్తూ ఊరుకోదని స్పష్టం చేసింది. అమరావతి తీర్పు లో కూడా అప్పటి వరకు చేసిన ఖర్చు వృధా అవుతుందని కోర్టు చెప్పిందని ధర్మాసనం తెలిపింది. సీఆర్డీయే నిబంధనల ప్రకారం భూమి కోల్పోయిన వారికి హౌసింగ్ కోసం 5 శాతం భూమి



కేటాయించారని... కానీ బయట వారికి స్థలాలు ఇస్తామని తెచ్చిన సవరణలు చర్చనీయాంశంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులలో ఇళ్ళ నిర్మాణం అనుమతించ లేమని ధర్మానసం స్పష్టం చేసింది. సుప్రీం లో కేసులు తేలిన తరువాత మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని తీర్పు చెప్పింది. హైకోర్టు తీర్పును ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో అక్కడ వచ్చే తీర్పును బట్టి అమరావతిలో ఇళ్ల స్థలాల నిర్ణయం ఆధారపడి ఉంటుంది. అమరావతిని నిర్వీర్యం చేసే లక్ష్యంతోనే కోర్ క్యాపిటల్ ఎరియాలో రైతులు ఇచ్చిన పొలాలను.. ఆర్ 5 జోన్ గా మార్చారని రైతులు ఆరోపిస్తున్నారు.

## చైనా కొత్త మ్యాప్ రిలీజ్ పై భారత్ కు బాసటగా నాలుగు దేశాలు

(మొదటిపేజీ తరువాయి)

మలేషియా సర్కార్ కూడా చైనా విస్తరణ కాంక్షను తీవ్రంగా వ్యతిరేకించింది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో 80 శాతం తమదే అని చైనా తన కొత్త మ్యాప్‌లో పేర్కొన్నది. 1947 మ్యాప్‌తో పోలుస్తూ చైనా కొత్త మ్యాప్‌ను రిలీజ్ చేసింది. సుమారు 1800 కిలోమీటర్ల దూరం తమదే అన్నట్లుగా చైనా తన మ్యాప్‌లో చూపించుకున్నది. ఆ ప్రాంతంలో తమ జలాలు కూడా ఉన్నట్లు పిలిప్పీన్స్, బ్రూనై, మలేషియా, తైవాన్ దేశాలు పేర్కొంటున్నాయి.

## జీ-20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు చైనా అధ్యక్షుడు గైర్హాజరర్



**న్యూ డిల్లీ సెప్టెంబర్ 1:**

స్ప్టెంబర్ 9-10 తేదీల్లో ఢిల్లీలో జీ-20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సహా పలు దేశాల అధ్యక్షులు హాజరుకాబోతున్నారు. అయితే ఈ సమ్మిట్‌కు చైనా అధ్యక్షుడు గైర్హాజరయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.జీ20 సమ్మిట్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దూరంగా ఉండనున్నట్లు విశ్వసనీయ వర్గాలు గురువారం తెలిపాయి. ఆయనకు బదులు ఆ దేశ ప్రధాని లి కియాంగ్ వస్తారని పేర్కొన్నాయి. అయితే, జిన్‌పింగ్ గైర్హాజరుపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ స్పందించారు. ఆయన (జిన్‌పింగ్) జీ20 సమ్మిట్‌కు హాజరవుతారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. విలేకరులతో సమావేశం సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు బైడెన్ ఈ విధంగా స్పందించారు.భారత్, చైనా మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగే అవకాశం ఉండొచ్చని అంతా భావించారు. కానీ ఇప్పుడు జిన్పింగ్ హాజరుకారని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు ఈ సమావేశానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఇటీవలే వెల్లడించారు. అయితే పుతిన్ ఈ సమ్మిట్‌లో వర్చువల్‌గా పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రత్యేక సమావేశాలపై ఆసక్తి

### ముందస్తు ఊహాగానాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1**

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడానికి సిద్ధమయింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీ 20 సమావేశాలు ముగిసిన తర్వాత సెప్టెంబర్ 18 నుంచి 22వ తేదీ వరకూ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే దేశంలో ముందస్తు ఎన్నికలకు కేంద్రం ప్లాన్ చేసిందని చెబుతున్నారు. డిసెంబర్ లో ఎన్నికలు వస్తాయని ఇండియా కూటమి నేతలు గట్టిగా నమ్ముతున్నారు. ఇప్పుడు ప్రత్యేక పార్లమెంట్ సెషన్ కూడా అందుకోసమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది. జమిలీ ఎన్నికలు అనేది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఓ టార్గెట్ . వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అనే పద్దతికి ఎప్పటి నుంచో మద్దతు తెలుపుతుంది. జమిలీ కోసం లా కమిషన్ సిఫారసులు కూడా చేసింది. జమిలీ ఎన్నికలు అంటూ వస్తే నిర్వహించాడనికి తాము సిద్ధమేనని ఇందు కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉందని ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. ఇప్పుడు కేంద్రం జమిలీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో కాకపోయినా సగం రాష్ట్రాలకు పార్లమెంట్ తో పాటే ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచన చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అందు కోసం చట్టసవరణ చేయడానికే ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశ పరుస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. వచ్చే ఏడాది మార్చిలో లోక్‌సభ ఎన్నికలు జరగాల్సి ఉంది. షెడ్యుల్ ప్రకారం డిసెంబర్‌లోపు తెలంగాణ, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరం ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆ తర్వాత ఆరు నెలల్లోనే లోక్ సభ ఎన్నికలతో పాటు మరో 4 రాష్ట్రాల ఎన్నికలు జరగాలి. ఇంకా జమ్మూకశ్మీర్ ఎన్నికలు కూడా నిర్వహిస్తామని చెబుతోంది. అంటే పది రాష్ట్రాల ఎన్నికలు జరగాల్సి ఉంది. నాలుగు నెలల వ్యవధిలో రెండు సార్లు ఎందుకు అన్నింటినీ ఒకే సారి పెడితే ఎలా ఉంటుందన్న ఆలోచనలో కేంద్రం ఉందని అంటున్నారు. మహారాష్ట్రలో రాజకీయ పరిస్థితులు తేడాగా ఉన్నాయి. ఆ రాష్ట్రం ఎన్నికలు కూడా ఒకే సారి పెట్టేస్తే పనైపోతుందన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. లోక్‌సభతో పాటు మొత్తం 10 రాష్ట్రాల ఎన్నికలను మినీ జమిలీ తరహాలో జరపాలన్న ఆలోచనలో ఉందని చెబుతున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే మహారాష్ట అసెంబ్లీని రద్దు చేసే యోచనలో బీజేపీ ఉందని ముంబై వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఇలా కేంద్రం అనుకుంటే అలా ఎన్నికలు పెట్టడం సాధ్యం కాదు. రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. ఇందుకు అనుగుణంగా ల పార్లమెంటు సమావేశాల్లో కేంద్రం.. బిల్లు ప్రవేశపెట్టబోతోందని ఢిల్లీలో విస్తృత ప్రచారం జరుగుతోంది. ఈ బిల్లు పాస్ అయితే 'మిని జమిలి ఎన్నికలు' జరిగే అవకాశం ఉంది. వృధా ఖర్చును అరికట్టే ఉద్దేశంతో జమిలి ఎన్నికలు జరపబోతున్నామని ఆర్టికల్ 172 ప్రకారం అసెంబ్లీ గడువును పెంచే అధికారం తమకు ఉందని కేంద్రం వాదించే అవకాశం ఉంది. తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేసింది. అధికారుల బదిలీలు, పోస్టింగులకు సంబంధించి కీలక ఆదేశాలు కూడా జారీ చేసింది. రాజ్యాంగం ప్రకారం అయితే అసెంబ్లీల గడువు ముగియడానికి ఆరు నెలల ముందే ఈసీ ఎన్నికలు నిర్వహించవచ్చు. కానీ లేటుగా నిర్వహించడానికి అవకాశం లేదు. ఐదేళ్ల గడువు పూర్తయితే ఆ ప్రభుత్వానికి కాలం తీరిపోయినట్లే. అయితే రాష్ట్రపతి పాలన విధించాల్సి ఉంటుంది. అసెంబ్లీ గడువు పొడిగింపు సాధ్యమా కాదా అన్నది రాజ్యాంగ నిపుణులు తేల్చాల్సి ఉంది. మినీ జమిలీపై స్పష్టత పార్లమెంట్ సమావేశాల్లోనే వచ్చే అవకాశం ఉంది.

# ఏపీలో ఇసుక వార్...

**విజయవాడ, సెప్టెంబర్ 1:**

ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మూడు రోజుల పాటు తెలుగుదేశం పార్టీ ఇసుక తవ్వకాల పై జగన్ ను టార్గెట్ గా చేసుకొని ఆందోళనలు చేయటంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎదురు దాడిని ప్రారంభించింది. 2014 నుండి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఇసుక తవ్వకాలు, అందుకు సంబందించి జరిగిన ఆర్దిక వ్యవహారాలు, పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. దొంగే దొంగా.. దొంగా అంటే ఎలా అంటూ ప్రత్యేక బుక్ లెట్ ను ప్రచురించింది. ఇసుకను దోచేసిన వారే దోపిడీ అంటున్నారని, కరకట్ట పై చంద్రబాబు ఇంటి వెనుకే ఇసుక దొపిడి చేస్తే కనిపించలేదా అని పార్టీ నాయకులు ప్రశ్నించారు. సర్కార్ ఖజానాకు సున్నం పెట్టారని.. ఉచిత ఇసుక అని ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ లోకి పంపి పెద్ద ఎత్తున సొమ్ములు చేసుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలన లో పారదర్శకతతో కూడిన ఇసుక అణువంతయినా లేదని వైఎస్ఆర్ సీపీ మండిపడింది. చంద్రబాబు హయాంలో జరిగిన ఇసుక అవకతవకలకు సంబంధించిన వివరాలు, అప్పటి ఫోటోలతో సహా వివరాలను ప్రచురించారు. చంద్రబాబు హయాంలో జరిగిన ఇసుక తవ్వకాల విషయంలో అప్పటి శాసన సభ్యుడిగా ఉన్న చింతమనేని ప్రభాకర్ పశ్చిమ గోదావరి జిల్లాలో అధికారులను అడ్డుకోవటం, వారి పై దాడులకు పాల్పడిన ఘటన పై వైఎస్ఆర్ సీపీ విడుదల చేసిన బుక్ లెట్ లో ఫోటోలతో సహా ప్రచురించారు. ఇసుక తవ్వకాలను అడ్డుకున్న ఎమ్మార్వో పై దాడికి పాల్పడిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇసుక అక్రమ తవ్వకాల పై ఫోటోలు, వీడియోలతో సహా ఆధారాలు ఉన్నాయని వాటికి తెలుగు దేశం పార్టీ ఎం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే ఇసుక కు విధానం అంటూ లేకుండా చేసి తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకులు అక్రమాలకు తెర తీశారని, అడిగిన అధికారులను, ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలను బెదిరించి అక్రమ కేసులు పెట్టించి, వేధింపులకు గురి చేశారని పేర్కొన్నారు..ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని ఇసుకాసురుడు అంటూ చంద్రబాబు విమర్శలు చేయటం పై గనులు, విద్యుత్, పర్యావరణ శాఖ మంత్రి పెద్ది రెడ్డి ఫైర్ అయ్యారు. ఇసుక రీచ్ ల దగ్గర తెలుగు దేశం పార్టీకి చెందిన నేతలు ధర్నా చేయటం, విడ్డూరంగా ఉందని అన్నారు. ఇసుక గురించి మాట్లాడే అర్హత చంద్రబాబు కి లేదని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు హయాంలో జరిగిన ఇసుక దోపిడీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను కూడ మంత్రి పెద్దిరెడ్డి విడుదల చేశారు. ఇసుక లో ఒక విధానము లేకుండా చంద్రబాబు చేశారని, చంద్రబాబు హయాంలో ఇసుక దోపిడీ జరిగిందనేని వాస్తవమని పేర్కొన్నారు. ఇసుక లో లోకేష్ కి నెలకు 500 కోట్లు అందినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో అక్రమ ఇసుక తవ్వకాల పై ఔటు 100కోట్లు జరిమానా వేసిందని గుర్తు చేశారు. చంద్రబాబు, లోకేష్, తెలుగుదేశం పార్టీకి చెందిన నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయని అన్నారు. చంద్రబాబు పేరుతో చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా లేదన్నారు. హోదాకి బదులు ప్యాకేజ్ తీసుకోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చంద్రబాబు స్క్రిప్ట్ ఇస్తాడు పవన్, లోకేష్ మాట్లాడతారని పెద్ది రెడ్డి అన్నారు.

# కోటి ఎకరాలు దాటేసిన సాగు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

రాష్ట్రం పచ్చని మాగాణిలా కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా నీటి వసతి ఏర్పడటంతో గతంలో కంటే సాగు విస్తీర్ణం నానాటికీ పెరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత వానాకాలం సీజన్ లో వరి సాగు విస్తీర్ణం లక్ష్యాన్ని అధిగమించింది. 49,86,634 ఎకరాల సగటుకు 55,90,978 ఎకరాలలో అంటే 112.12 శాతం నాట్లు పడ్డట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. గత సంవత్సరం 55,08,313 ఎకరాల కంటే ఇది 82 వేల ఎకరాలు అధికం. అలాగే 44 లక్షల 70 వేల 360 ఎకరాలతో పత్తి రెండో స్థానంలో నిలిచింది. ప్రతీ సంవత్సరం ఈ సీజన్ పంటల మొత్తం సాగు లక్ష్యం కోటి 24 లక్షల 28 వేల 723 ఎకరాలకు ఈసారి 1.16 కోట్ల ఎకరాలతో 94 శాతం సాధించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ బుధవారం ప్రభుత్వానికి నివేదించింది. 13 జిల్లాలు 100 శాతానికి పైగా సాగు లక్ష్యాన్ని అధిగమించాయని తెలిపింది. మొక్కజొన్న, జొన్న, సజ్జలు, రాగులు, పప్పు దినుసులు, సోయాబీన్, పత్తి సాగు కాలం ముగిసిందని.. సెప్టెంబర్ మొదటి వారం వరకు వరినాట్లు కొనసాగనున్నాయని తెలిపింది. తద్వారా మొత్తం సగటు సాగు విస్తీర్ణం దాటే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో 24.75 శాతం సజ్జలు, 18.48 శాతం రాగులు, 15.59 శాతం ఉలవలు, 13.35 శాతం బొబ్బర్లు, 6.009 శాతం పొద్దు తిరుగుడు, కొర్రలు, సామలు వంటి చిరు ధాన్యాలు 10.98 శాతం సాగు అయినట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. మెదక్ లో 122.8 శాతం మహబూబాబాద్ లో 111.99 శాతం, ఆసిఫాబాద్ 109.46 శాతం, జగిత్యాలలో 106.84 శాతం, జనగామలో 106.42 శాతం, నిజామాబాద్ లో 105.60 శాతం, ఆదిలాబాద్ లో 104.49 శాతం, నిర్మల్ లో 103.02 శాతం, యాదాద్రి 103.99 శాతం, సంగారెడ్డిలో 102.56 శాతం, సిద్దిపేటలో 101.31 శాతం, భద్రాద్రిలో, వికారాబాద్ లో 100.. ఇలా ఈ జిల్లాలన్నీ 100 శాతానికి పైగా లక్ష్యాన్ని సాధించాయి. రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలు 75 శాతం లక్ష్యం చేరగా.. మిగతావి వంద శాతానికి చేరువగా ఉన్నాయి. అలాగే రాష్ట్రంలో ఆగస్టులో ఇప్పటి వరకు 208.4 మిల్లీ మీటర్ల వర్షపాతానికి 79.7 మిల్లీ మీటర్ల వర్షమే పడింది. ఈనెలలో 62 శాతం లోటుగా ఉందని తెలిపింది.

# ఉద్యోగ సంఘాల మధ్య జీపీఎస్ పంచాయితీ

**గుంటూరు, సెప్టెంబర్ 1:**

జీపీఎస్‌పై కసరత్తు చేస్తున్న ఏపీ సర్కార్.. త్వరలోనే ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. పీఆర్‌సీ ఉద్యోగి కంట్రీబ్యూషన్ మినహా మిగిలిన అన్ని ప్రయోజనాలు ఇస్తామని చెప్తోంది. అయితే, జీపీఎస్‌లో మరికొన్ని అంశాలు చేర్చాలని ఉద్యోగ సంఘాలు అడుగుతున్నాయి. దీనిపై అద్యయనం చేసిన నిర్ణయం తీసుకుంటామని ఏపీ సర్కార్ చెప్తోంది. మరోవైపు... జీపీఎస్‌ను కొన్ని ఉద్యోగ సంఘాలు అంగీకరిస్తే... మరికొన్ని ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. దీంతో ఉద్యోగ సంఘాల మధ్య పంచాయితీ కొనసాగుతోంది. 50శాతం పింఛన్ గ్యారంటీతో పాటు పలు ప్రయోజనాలు అందిస్తామని చెప్తోంది. అయితే, ఈ విషయంలో ఉద్యోగ సంఘాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పలు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వాలు ఇచ్చే ప్రయోజనాలను తీసుకోవాలని అంటున్నాయి. మరికొన్ని ఉద్యోగ సంఘాల నేతలు జీపీఎస్ ప్రతిపాదనను వ్యతిరేకించాలని పిలుపునిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన జీపీఎస్.. ఉద్యోగులను నిలువునా ముంచేలా ఉందని కొన్ని సంఘాలు ఆరోపిస్తున్నారు. ఉద్యోగులు తమ జీవిత కాలంలో ప్రతి నెలా పొదుపు చేసిన 10 శాతంతోపాటు ప్రభుత్వం జమ చేసే వాటా మొత్తాన్ని తీసేసుకొని... 50 శాతం గ్యారంటీ పింఛన్ ఇస్తామంటోదని... లేదంటే 25శాతమే ఇస్తామంటోందని చెప్తున్నారు. ఈ లెక్కన సీపీఎస్ ఉద్యోగి రిటైర్‌మెంట్ తర్వాత వచ్చే ప్రయోజనాలు పెద్దగా ఏమీ ఉండవనేది వారి వాదన. అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేస్తామని పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారు సీఎం జగన్. ఆ హామీని నిలబెట్టుకోవాలని... పాత పింఛను పథకం ఓపీఎస్‌ను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ఓపీఎస్ అమలు కుదరదని తేల్చిచెప్పేసింది ఏపీ ప్రభుత్వం. ఆ స్థానంలో జీపీఎస్‌ను ప్రవేశపెట్టేందువకు కసరత్తు చేస్తోంది. 50శాతం గ్యారెంటీ పింఛన్‌తోపాటు పలు ప్రయోజనాలు అందిస్తామని చెప్తోంది. ఏపీ ఉద్యోగ సంఘాలతో జీపీఎస్‌పై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. జీపీఎస్ విధానంలో మరికొన్ని అంశాలు చేర్చాలని ఉద్యోగ సంఘాలు అడిగాయన్నారు మంత్రి బొత్స. వారు అడిగిన అంశాలపై అధ్యయనం చేసిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పామన్నారు. జీపీఎస్ విధానంలో 50శాతం పింఛన్ రావడం సంతోషకరమే అంటున్నారు ఏపీ అమరావతి ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు. జీపీఎస్‌కు తాము అంగీకరిస్తామన్నారు. అయితే... డ్రాఫ్ట్‌లో ఏ అంశాలు ఉన్నాయో తమకు స్పష్టత లేదన్నారు. ఓపీఎస్‌కు జీపీఎస్ దగ్గరగా ఉండటం వల్లే చర్చలకు వచ్చామన్నారు. కానీ.. జీపీఎస్‌లో ఉండి సీపీఎస్ డబ్బులు తీసుకుంటే పింఛను తగ్గుతుందని చెప్పారు. జీపీఎస్‌లో పీఆర్సీ అమలు కాదని... సీపీఎస్‌లో ఉండాలనుకుంటే ఉండొచ్చు... లేదంటే జీపీఎస్‌లో చేరొచ్చని చెప్పారు. జీతంలో 50శాతం డీఆర్ ఇస్తామంటున్నారని చెప్పారు బొమ్మరాజు. సీపీఎస్ ఉద్యోగి చనిపోతే వారి వాటా మొత్తం వెనక్కి ఇచ్చే అంశంపైనా చర్చ జరిగిందని చెప్పారు. ఓపీఎస్ వారికి వస్తున్నవన్నీ సీపీఎస్ వారికి అమలు చేయాలని కోమన్నారు. దీనిపై మరో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారంటున్నారు. జీపీఎస్ సమావేశంలో ఉద్యోగ సంఘాల మధ్య చీలిక వచ్చింది. బొప్పరాజు వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాసరావు నాయకత్వం వహిస్తున్న ఉద్యోగ సంఘాలు జీపీఎస్‌ను అంగీకరిస్తే... జీపీఎస్ వద్దు ఓపీఎస్ మాత్రమే కావాలంటున్నాయి కొన్ని ఉద్యోగ సంఘాలు. జీపీఎస్‌ను వ్యతిరేకిస్తున్న వారిలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేత సూర్యనారాయణతోపాటు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉన్నారు. జీపీఎస్‌పై మంత్రివర్గ ఉపసంఘం నిర్వహించిన సమావేశాన్ని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య బహిష్కరించింది.

# చిత్తూరులో ఆపరేషన్ గజ సక్సెస్

**ఒంటరి ఏనుగును బంధించిన అధికారులు**

**చిత్తూరు**



చిత్తూరు జిల్లా లో ముగ్గురిని బలగొన్న ఒంటరిఏనుగును పారెస్టు అధికారులు ఎట్టకేలకు బంధించారు. గుడిపాల మండలం కమ్మతిమ్మాపల్లె సరిహద్దులో చెరకు తోటలో ఉన్న ఏనుగును మత్తు ఇంజెక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. శిక్షణ పొందిన రెండు కొంకి ఏనుగుల సాయంతో ఏనుగును అదుపులోకి తీసుకున్నారు. . ముగ్గురు మృతికి కారణమైన ఏనుగును పట్టుకోవడానికి అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, రెండురోజులుగా చేసిన ప్రయత్నాలు ఈరోజు ఫలించాయి. చిత్తూరు జిల్లా రామాపురం వద్ద ఏనుగు సంచరిస్తుందని సమాచారం అందుకున్న అటవీ అధికారులు గాలింపు చర్యలు మొదలు పెట్టారు. చెరుకుతోటలో ఉన్న ఏనుగును గమనించి దానికి మత్తు ఇంజిక్షన్ ఇచ్చి బంధించారు. ఇదే ఏనుగు చిత్తూరు జిల్లాలోని గుడిపాల మండలం రామాపురంలో వెంకటేశ్, సెల్వి దంపతులపై దాడి చేపి చంపివేసింది. దీంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. మరో చోట కూడా ఏనుగు మరో వ్యక్తిపై దాడి చంపింది. సి.కె పల్లి గ్రామంలో కార్తీక్ అనే వ్యక్తిపై దాడి చేసి గాయపరిచింది. గాయపడ్డ అతడినిస్థానికులు ఆసుపత్రికి తరలించారు. వన్యమృగాల పట్ల ప్రజలు ఎప్పుడు అప్రమత్తంగా డీఎఫ్వో చైతన్యకుమార్ అన్నారు. అనంతరం ఏనుగు దాడిలో మరణించిన కుటుంబానికి ప్రభుత్వం తరపున పది లక్షల రుపాయల నష్టపరిహారాన్ని అందించారు. ఆపరేషన్ గజ విజయవంతం కావడంతో ప్రజలు, పోలీసులు ఊపరి పీల్చుకున్నారు.

# విశాఖలో కలకలం రేపుతున్న జీవీఎల్ హోర్డింగ్

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 1:**

విశాఖపట్నంలో అనేక చోట్ల టీమ్ జీవీఎల్ పేరుతో భారీ హోర్డింగ్ లు ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 2న సూర్యునిపై అధ్యయనానికి భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రారంభించబోయే ఆదిత్య ఒ1 ప్రాజెక్ట్ విజయాన్ని కాంక్షిస్తూ 'టీం జీవీఎల్ ' పేరుతో జగదాంబ సెంటర్, రైల్వే స్టేషన్, మురళినగర్ తో పాటు అనేక ప్రధాన కూడళ్లలో ప్రత్యేక హోర్డింగులు ఏర్పాటు చేశారు. ప్రధాని మోడీ సారథ్యంలో చంద్రయాన్ ఘన విజయం ఆదిత్యా–ఒ1 ప్రయోగ విజయానికి కూడా మార్గం సుగమం కావాలని కాంక్షిస్తూ 'మోడీ 4 వరల్డ్', 'జీవీఎల్ 4 వైజాగ్' అంటూ వినూత్న ప్రచారం చేపట్టారు. బీజేపీ నుంచి పురంధేశ్వరి పార్లమెంటుకు పోటీ చేస్తారనే.. ఆయన ముందుగానే ప్రచారం మొదలు పెట్టారని టాక్ ఆఫ్ ది టౌన్. 2009లో పురుంధరేశ్వరి విశాఖ లోక్‌సభ స్థానం నుంచే పోటీ చేసి విజయం సాధించారు. కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ఆ తర్వాత 2014లో ఆమె రాజంపేట లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019లో విశాఖ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగారు. అయితే అప్పుడు ఆమెకు వచ్చింది కేవలం 33 వేల ఓట్లు మాత్రమే. 2019 తర్వాత ఆమె భారతీయ జనతా పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా పలు రాష్ట్రాల బాధ్యతలు, మహిళా మోర్చా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉండడంతో విశాఖపై ఆమె దృష్టి సారించిన సందర్భాలు చాలా తక్కువే. దీంతో ఇదే మంచి సమయమూ.. అంటూ జీవీఎల్ హోర్డింగ్ లు పెట్టేశారు. ఇప్పటికే తాను విశాఖ నుంచి పోటీ చేసేందుకు అధిష్టానం అనుమతి తీసుకుని వాళ్ళ సూచన మేరకే పని చేస్తున్నట్టుగా జీవీఎల్ చెబుతుండటం కొసమెరుపు. గతంలోనూ జీవీఎల్ వర్సెస్ పురందేశ్వరి ట్విటర్ వార్ వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా జీవీఎల్ ట్వీట్ చేస్తూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఎన్టీఆర్ విగ్రహాలే కనిపిస్తాయని వాళ్ళిద్దరూ గొప్ప నాయకులే కానీ వంగవీటి మోహన్ రంగా విగ్రహాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ట్వీట్ చేశారు. దానిపై పురందేశ్వరి స్పందిస్తూ, ఎన్టీ రామారావు, వైయస్ రాజశేఖర్ రెడ్డి లు ఇద్దరూ సంక్షేమ ప్రధాతలు అనీ, లెజెండరీ నాయకులని, వాళ్ళ గురించి మాట్లాడే అర్హత జీవీఎల్ కు లేదన్నట్టు ట్విట్టర్ వేదికగానే స్పందించారు. అయితే జీవీఎల్ దానిపై స్పందించలేదు. కానీ ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు అప్పట్లో బహిర్గతమైంది. ఇది ఇప్పటికీ కొనసాగుతోందని హోర్డింగ్ ల ద్వారా తెలుస్తోంది. మరో వైపు టీవల బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గుపాటి పురందేశ్వరికి కూడా విశాఖ లోక్‌సభ నుంచి పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నారట. 2009లో పురుంధరేశ్వరి విశాఖ లోక్‌సభ స్థానం నుంచే పోటీ చేసి విజయం సాధించారు. కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ఆ తర్వాత 2014లో ఆమె రాజంపేట లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019లో విశాఖ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగారు. అయితే అప్పుడు ఆమెకు వచ్చింది కేవలం 33 వేల ఓట్లు మాత్రమే. 2019 తర్వాత ఆమె భారతీయ జనతా పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా పలు రాష్ట్రాల బాధ్యతలు, మహిళా మోర్చా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉండడంతో విశాఖపై ఆమె దృష్టి సారించిన సందర్భాలు చాలా తక్కువే. దాంతో జీవిఎల్‌కు మంచి అవకాశం లభించినట్టు అయిందట. అయితే పార్టీ అధ్యక్షురాలు ఆయిన తర్వాత పురంధరేశ్వరి విశాఖ లోక్‌సభ నుంచి మళ్లీ పోటీ చేసే అవకాశం ఉన్నట్టు వార్తలు వినిపించాయి. రాష్ట్ర అధ్యక్షురాలి హోదాలో అందులోనూ గతంలో విశాఖ నుంచే లోక్‌సభకు ఎంపికై, మాజీ కేంద్రమంత్రిగా చేసిన ఆమె.. తిరిగి ఆక్కడ నుంచే పోటీ చేస్తానంటే.. అధిష్టానం కూడా ఆలోచించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే జీవీఎల్ అలెర్ట్ అయ్యారట. ఆమె 2009లో ఎంపీగా గెలిచినా, 2014లో రాజంపేట నుంచి పోటీ చేయడం, 2019లో విశాఖ నుంచి పోటీ చేసినా కేవలం 33 వేల ఓట్లు మాత్రమే రావడంతో పార్టీ పెద్దగా ఆ అంశాన్ని పరిగణలోకి తీసుకోదని జీవీఎల్ భావిస్తున్నారట. అందుకే తన పనిలో వేగం పెంచారట జీవీఎల్. ఈ క్రమంలోనే జీవీఎల్ ఫర్ వైజాగ్ అనే క్యాంపైన్‌ని భారీ ఎత్తున ప్రారంభించాలని నిర్ణయించారట. దానికి ముహూర్తం సెప్టెంబర్ రెండో తేదీన పెట్టడం వెనక కూడా కారణమేంటంటే సూర్య యానానికి సంబంధించి ఆదిత్య ఎల్ 1 సన్ మిషన్‌ని మోడీ అదే రోజు ప్రారంభించబోతున్న నేపథ్యంలో అదే రోజు జీవీఎల్ ఫర్ వైజాగ్ క్యాంపెయిన్‌ని స్టార్ట్ చేయడం ద్వారా తానే 2024 విశాఖ లోక్‌సభ బరిలో ఉండబోతున్నట్లు స్పష్టంగా చెప్పదలుచుకున్నారట. మరోవైపు జీవీఎల్ కదలికలను పురందరేశ్వరి వర్గం కూడా నిశితంగా పరిశీలిస్తుందట. ఆరోజు ఆ కార్యక్రమం జరగడానికి రాష్ట్ర పార్టీ అనుమతి కూడా ఏమీ అవసరం లేదని, ఇప్పటికే తాను విశాఖ నుంచి పోటీ చేసేందుకు అధిష్టానం అనుమతి తీసుకుని వాళ్ళ సూచన మేరకే పని చేస్తున్నట్టుగా జివిఎల్ చెబుతున్నారట. దీంతో అందరి దృష్టి సెప్టెంబర్ 2 పైన పడింది. దాన్ని బహిర్గతం చేసేందుకే జీవీఎల్ ఈ విధంగా నగరంలో పెద్ద సంఖ్యలో హోర్డింగ్స్ పెట్టారట. ఇప్పుడు ఆ హోర్డింగ్‌లే పెద్ద చర్చకు తెర లేపడం విశేషం. కానీ ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు అప్పట్లో బహిర్గతమైంది. ఆ తర్వాత ఆమె రాష్ట్ర పార్టీకి అధ్యక్షురాలుగా నియమితులు కావడం, గతంలో విశాఖ ఎంపీ గా పనిచేసిన నేపథ్యం ఉండడంతో విశాఖ లోక్‌సభ వేదికగా ఇద్దరి మధ్య మరోసారి ఆధిపత్య యుద్ధం ఎలా ఉండబోతుందన్న చర్చ ప్రస్తుతం ఈ హోర్డింగ్స్ చుట్టూ జరుగుతుంది.

# తెలంగాణలో ఎన్నికల సందడి షురూ

**హైదరాబాద్**

తెలంగాణలో ఎన్నిక సందడి ప్రారంభం అయింది. అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో క్షుణ్ణంగా తనిఖీ చేయాలు మొదలయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘం పోలీస్, రెవెన్యూ అధికారులతో సమావేశాలు నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేసింది. గత రెండు రోజులుగా జిల్లా కలెక్టర్లు ఎస్పీ లతో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశాలు నిర్వహించింది. శుక్రవారం నుండి ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.
పోలింగ్ తేదీ కంటే మూడు రోజుల ముందే పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు, వికలాంగుల ఇంటికే ఎన్నికల సిబ్బంది ఈవీఎంలు తీసుకువెళ్లి వారికి ఓటు వేసే అవకాశం కల్పించాలని సూచించారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట

**- వాహనసేవలతో పాటు సంతృప్తికరంగా శ్రీవారి దర్శన ఏర్పాట్లు**

**- త్వరలో తిరుచానూరులో మహా వరుణ యాగం**

**టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి**

**తిరుమల**

శ్రీవారి బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు 18 నుండి జరుగనున్నా నేపథ్యంలో భక్తులకు సంతృప్తికరంగా మూలమూర్తి దర్శనంతోపాటు వాహనసేవలు వీక్షించే అవకాశం కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేపడుతున్నామని ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం. పెరటాసి మాసం కూడా వస్తున్నందువల్ల భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుంది కావున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. సెప్టెంబర్ 18న ధ్వజారోహణం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ముఖ్యంగా సెప్టెంబరు 22న గరుడ సేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం, ధ్వజావరోహణం నిర్వహిస్తాం. బ్రహ్మోత్సవాల కారణంగా సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్సేవ, సహస్ర దీపాలంకరణ సేవలు రద్దయ్యాయి. ముందస్తుగా ఆర్జిత బ్రహ్మోత్సవం సేవాటికెట్లు బుక్ చేసుకున్న గృహస్తులను వారికి సూచించిన వాహనసేవలకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు.

## స్టీల్ ప్లాంట్ లో అగ్ని ప్రమాదం
### కార్మికులు సురక్షితం

**విశాఖపట్నం**
విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఎస్ ఎం ఎస్ వన్ లో గురువారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి సుమారు పది గంటల సమయంలో క్రేన్ తో ల్యాడిల్ లిఫ్ట్ చేస్తుండగా అకస్మాత్తుగా లాటిల్ నాజిల్ లీకవ్వడంతో ద్రవం మొత్తం నేలపాలు అయింది. దాంతో మంటలు చేలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి విశాఖ స్టీల్ ప్లాంట్ ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేసారు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది

## కరెంటు కోతలు మేం భరించలేము
### నిరసనలతో 65 జాతీయ రహదారిపై ఆందోళన

**జగ్గయ్య పేట**
జగ్గయ్యపేట మండల పరిధిలోని అనుమంచిపల్లి గ్రామంలో 65 జాతీయ రహదారిపై గ్రామ ప్రజల రోడ్డుపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు రెండు గంటల వరకు వాహనాల్ని వెళ్ళనీయకుండా రోడ్డు పై బైఠాయించారు. కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మాకు 24 గంటలు కరెంటు రావాలని గ్రామ ప్రజలు ఆందోళన చేశారు. అధికారుల స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. పోలీసుల జోక్యంతో సమస్య సద్దుమణిగింది. గ్రామంలో విద్యుత్ సరఫరా రావడంలో గ్రామస్థులు అందోళన విరమచించారు. కిలోమీటర్ల మేర ఆగిన ట్రాఫిక్ ని పోలీసులు క్లియర్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

**నెల్లూరు**
ఉమ్మడి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం పోటి పాలెం క్రాస్ రోడ్ వద్ద ద్విచక్రవాహనాన్ని కారు వేగంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో వెళుతున్న ముగ్గురు వ్యక్తులలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి ఒకరికి స్వల్ప గాయాలు గాయపడిన వ్యక్తుల్లో సురేష్ జగదీష్ కు తీవ్ర గాయాలు కాగా మూడో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి వివరాల్లోకి వెళితే నాయుడుపేట నుండి తిక్కవరం లో ఉన్న అక్కకు రాఖీ కట్టి తిరిగి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది చిల్లకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## అనుమానంతో భార్య హత్య



**ఆదిలాబాద్**
జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. అనుమానంతో భార్యను భర్త హత్య చేసిన సంఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. స్థానిక బంగారిగూడకు చెందిన అరుణ్ కు నిజామాబాద్ జిల్లా బాల్కొండ కు చెందిన దీపతో నాలుగు నెలల క్రితం వివాహం జరిగింది. అనుమానంతో దీపను అరుణ్ హత్య చేశాడు. పోలీస్ స్టేషన్ లో లొంగిపోతానని చెప్పి వెళ్తున్న క్రమంలో కుర్షిద్ నగర్ వద్ద రోడ్డు ప్రమాదంలో అరుణ్ సైతం మృతి చెందాడు. హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు విచారణ చేపట్టారు.

## అసెంబ్లీ కార్యదర్శిని కలిసిన డికే ఆరుణ

**హైదరాబాద్**
శుక్రవారం నాడు అసెంబ్లీ కి చేరుకున్న మాజీ మంత్రి డీకే అరుణ, అసెంబ్లీ కార్యదర్శిని కలిసారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ని అనర్హుడిగా హైకోర్టు ప్రకటించిన విషయం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులు అసెంబ్లీ కార్యదర్శి కి డీకే అరుణ అందచేసారు. అరుణ తో పాటు ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, మాజీమయర్ బండా కార్తీకలు అసెంబ్లీకి వచ్చారు.

## చిత్రాడలో వైభవంగా కలశ పూజ

**పిఠాపురం**
పిఠాపురం మండలం చిత్రాడలో లక్ష్మీ నరసింహస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో కలశ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. చిత్రాడ గ్రామ శివారు మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నుండి కలశాలతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరి, లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఈ కలశ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దొరబాబు పాల్గొన్నారు. ఊరేగింపు అనంతరం లక్ష్మీనరసింహస్వామికి కలశాలు సమర్పించి మహిళలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహ స్వామికి ఎమ్మెల్యే దొరబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దొరబాబు భక్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే దొరబాబుకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ., చిత్రాడ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్రరాజు, గ్రామ సర్పంచ్ కొత్తులూరి సునీత, ఉపసర్పంచ్ కర్రి దుర్గాప్రసాద్ ,కుక్కల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల చెరువులో విషం...

**ఏలూరు, సెప్టెంబర్ 1**

రొయ్యల సాగులో పోటీతత్వాన్ని పక్కన పెట్టి, పగతో రగలి పోతున్నారు. సాగులో పోటీ పడి శభాష్ అనిపించుకోకుండా, ఇతరులపై విషం కక్కుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల ఆక్వా చెరువు సాగులో పెరిగిన విష సంస్కృతి బుసలు కొడుతోంది. ప్రత్యర్ధులను దెబ్బ తీసేందుకు చెరువుల్లో విషం కలుపుతున్నారు కొందరు ప్రబుద్ధులు. తమ కంటే అధిక లాభాలను పొందుతున్నవారి రొయ్యల చెరువల్లో విష ప్రయోగం జరిపి, ఆర్థికంగా దెబ్బ తీసేలా చూస్తుండడం ఆ రంగం రైతులను కలవర పెడుతోంది. పగ ప్రతీకారాలతో రగిలి పోతున్న కొందరు, తమ ప్రత్యర్ధుల వ్యాపారాలపై విష ప్రయోగానికి దిగుతున్నారు. ఈ మేరకు ప్రత్యర్థులను ఆర్థికంగా కోలుకోనీయకుండా చేసి వికృత ఆనందాన్ని పొందాలని చూస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా రామన్న పాలెంలో సాగిరాజు కృష్ణంరాజు రైతుకు చెందిన ఆక్వా చెరువులో విష ప్రయోగంకు దిగారు. మొత్తం ఏడు ఎకరాల్లో వేసిన రొయ్యలు అన్నీ మృత్యువాత పడడంతో పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది. ఆక్వా రైతుగా ఉన్న సాగిరాజు కృష్ణంరాజు.. ప్రతీ రోజూ చెరువు దగ్గరకు వచ్చి రొయ్యల సాగును చూసుకుని ఇంటికి వెళుండేవాడు. కానీ గురువారం ఉదయం వచ్చి చెరువును చూసే సరికి అందులోని రొయ్యలు అన్నీ మృత్యువాత పడి ఉండడంతో కలవరం చెందాడు. కారణం ఏమై ఉంటుందని పరిసరాల్లో వెతకగా ఎలుకల మందు కలిపిన సంచిని గుర్తించాడు. వాటి ఆధారంగా తాను అనుమానిస్తున్న చిన బాబు అనే వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 10 టన్నుల వరకు రొయ్యలు మృతి చెందడంతో రైతు కృష్ణంరాజు ఈ ఒక్క నెలలోనే రూ. 40 లక్షలు నష్టపోయాడు. అయితే ఇలా జరగడం ఇదే తొలి సారి కాదని, గత నెలలో కూడా ఇదే విధంగా జరిగింది అంటున్నాడు కృష్ణంరాజు. అప్పుడు ఏకంగా కోటి రూపాయల వరకు నష్టపోయాని తెలిపాడు. కాగా, ఆక్వా రంగం అంటేనే కోట్లలో వ్యాపారం ఉంటుంది. ఒకరు ఎదగడాన్ని మరొకరు జీర్ణించుకోలేక పోతున్నారు. పగలు ప్రతీకారాలు పెంచుకుని ఇతరులకు నష్టం వాటిల్లేలా చేయాలని ప్రయత్నిస్తున్నారు. వ్యాపారం అంటే పోటీ తత్వం ఉండాలి కానీ, ఇలా ఒకరిపై ఒకరు కక్షలతో రగిలిపోయి వ్యాపారాలను దెబ్బతీసుకునేలా ప్రవర్తించడం సరికాదని స్థానికులు అంటున్నారు.

# అమల్లోకి రిజిస్ట్రేషన్ 2.0

**విజయవాడ, సెప్టెంబర్ 1:**

ఆస్తుల రిజిస్ట్రేషన్ విధానం ఆంధ్రప్రదేశ్ లో మారింది. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త రిజిస్ట్రేషన్ల విధానం అమలులోకి వచ్చింది రిజిస్ట్రేషన్ల శాఖలో ఉన్న అంఖీఆ 1.0 స్థానంలో. అంఖీఆ 2.0 ను తీసుకొచ్చింది ప్రభుత్వం. కొత్త విధానంతో రిజిస్ట్రేషన్ విధానం సులువు అవుతుంది. అయితే అనేక రకాల అనుమానాలు నిపుణుల్లో వ్యక్తమవుతున్నాయి. కొత్త కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ రూపకల్పన ను ప్రభుత్వం చేపట్టింది. ఆన్ లైన్ లోనే దస్తావేజులు తయారీ, స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు కూడ కల్పించారు. రిజిస్ట్రేషన్ ఆఫీసుల వద్ద ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితి కి చెక్ పెట్టటంతో పాటుగా, అక్రమాకుల ఆస్కారం లేకుండా నూతన విధానం ఉంటుందని చెబుతున్నారు. వినియగదారులు సొంతంగా ఆన్లైన్ లో దస్తావేజులోని వివరాలు నమోదు చేసుకుని ఫీజు చెల్లించే అవకాశం కూడా కల్పించారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన 20 నిమిషాల్లోనే దస్తావేజులు జారీ కానున్నాయి. ఈ నెల 15 నుంచి పూర్తి స్థాయిలో అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది, ఏపీ సర్కారు. దీని వలన రిజిస్ట్రేషన్ విధానంలో పారదర్శకత ఏర్పడుతుందని చెబుతున్నారు. ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ సదుపాయం అమలులోకి రావటానికి కొంత సాంకేతిక సమస్య ఎదురు అవుతుందని ప్రభుత్వం ముందుగానే స్పష్టం చేసింది. నూతన వర్షన్ కావటంతో రిజిస్ట్రేషన్ ను చేసుకునేందుకు ఇచ్చిన ఆప్షన్ లు పై కొంత అవగాహన ఉండాలని కూడ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరో వైపున నూతన వర్షన్ అమలు పై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని దీని వలన ఆరంభం లో కొంత వరకు ఇబ్బందులు ఉంటాయని, అయితే ఎట్టి పరిస్థితుల్లో సెప్టెంబర్ 15 నుండి పూర్తి స్థాయిలో అన్ని జిల్లాల్లో కూడ అమలులోకి తెస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్లు చేసే విదానం అమలులోకి రావటం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా వ్యక్తిగత సమాచారం అంతా బహిర్గతం అవుతుందని, ఆస్తులకు సంబంధించిన పత్రాలు సైతం బహిరంగంగా అందరికి అందుబాటులోకి వచ్చే ప్రమాదం ఉందనే ప్రచారం కూడ జరిగింది. దీని పై సర్కార్ కూడ క్లారిటి ఇచ్చింది. వ్యక్తిగత సమాచారం, డేటా చోరీలు జరిగే అవకాశం లేకుండానే అప్ డేట్ వర్షన్ లో పూర్తి భద్రత, పారదర్శక సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లుగా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. మరో వైపు ప్రభుత్వం కొత్త రిజిస్ట్రేషన్ల విధానం అమలు చేయటం పై డాక్యుమెంట్ రైటర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లు ఇప్పటికే పెన్ డౌన్ చేసి తమ నిరసన తెలుపుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్లు కూడ చాలా తక్కువగా జరుగుతున్నాయి. దశాబ్దాలుగా తాము ఇదే పని చేసుకొని జీవనం సాగిస్తున్నామని, అయితే సర్కార్ తన జీవనోపాధిని దెబ్బ తీసే విధంగా అప్ డేట్ వర్షన్ తో సచివాలయాల్లో కూడ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవటం దారుణమని పేర్కొన్నారు.

# షర్మిలకు ఏపీ బాధ్యతలు సాధ్యమేనా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:**

వైయస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్లో విలీనం చేయడానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు అటు కాంగ్రెస్ హై కమాండ్, ఇటు షర్మిల తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నేతలతో చర్చించేందుకు బుధవారం షర్మిల తన భర్త అనిల్ కుమార్ తో కలిసి ఢిల్లీ వెళ్లారు. వైయస్సార్టిపి నేతలకు గానీ.. భద్రతా సిబ్బందికి కానీ చెప్పకుండా వాళు ఢిల్లీ వెళ్లినట్లు తెలుస్తోంది. గురువారం షర్మిల సోనియా గాంధీతో భేటీ అవుతారని ప్రచారం జరుగుతోంది. సెప్టెంబర్ 2న వైయస్సార్ వర్ధంతి ఉన్నందున.. ఈలోపే విలీనంపై కాంగ్రెస్ అగ్ర నాయకత్వం నుంచి స్పష్టమైన హామీ లభిస్తుందని షర్మిల ఆశిస్తున్నట్లు సమాచారం. గత కొద్దిరోజులుగా విలీనంపై రకరకాల కథనాలు వస్తున్నా.. ఇంతవరకు ఆ ప్రక్రియ పూర్తి కాలేదు. షర్మిల తెలంగాణ రాజకీయాల వైపే మొగ్గు చూపినట్లు.. అందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా మాత్రం ఆమె స్ట్రాంగ్ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ హై కమాండ్ పెట్టిన షరతుకు షర్మిల ఓకే చేసిందని చెబుతున్నారు. ఆమె పార్టీ విలీన ప్రక్రియ తర్వాత ఏపీ పీసీసీ చీఫ్ గా నియమించే అవకాశాలు ఉన్నాయని టాక్ నడుస్తోంది. తెలంగాణలో తన తండ్రి రాజన్న రాజ్యం తెస్తానని షర్మిల వైయస్సార్ తెలంగాణ పార్టీ పేరిట రాజకీయ పార్టీని ప్రారంభించారు. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్రకు దిగారు. అయినా సరే పార్టీని అనుకున్న స్థాయిలో నిర్మించలేకపోయారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల నుంచి అభ్యర్థులను దించుతానని ప్రకటించారు. కానీ ఆమె పోటీ చేయబోయే నియోజకవర్గంపై కూడా స్పష్టత లేదు. పాలేరు నుంచి రంగంలో దిగుతానని ప్రకటించినా.. అక్కడ ఆశించిన స్థాయిలో ప్రజల నుంచి సానుకూలత లేదు. దీంతో ఆమె పునరా లోచనలో పడిపోయారు. తీవ్రంగా మదనపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్లో విలీన ప్రక్రియ తెరపైకి వచ్చింది. అయితే ఆమె తెలంగాణలో రాజకీయాలు చేయడానికి వీలులేదని.. ఏపీలో అయితే ఓకే అని కాంగ్రెస్ పార్టీ షరతు పెట్టింది. దీంతో షర్మిల తర్జనభర్జన పడ్డారు. తెలంగాణలో ఉంటే ఆశించిన స్థాయిలో రాణించలేరు. ఏపీలోకి వెళితే సోదరుడు జగన్ పై ఫైట్ కి దిగాల్సి వస్తుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ లోకి వెళితేనే భవిష్యత్ ఉంటుందని ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపడి.. కేంద్రంలో అధికారంలోకి వస్తే.. రాజశేఖర్ రెడ్డి తనయగా మంచి అవకాశాలు లభించే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఆమె తన పార్టీని కాంగ్రెస్లో విలీనం చేయడానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ ఒకటి రెండు రోజుల్లో పూర్తి కానున్నట్లు సమాచారం. దీంతో సోదరుడు జగన్ పై షర్మిల ఫైట్ ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# విద్యుత్ ఉద్యోగుల పిటిషన్పై హైకోర్టులో విచారణ వాయిదా

**అమరావతి**

విద్యుత్ ఉద్యోగుల పిటిషన్ పై విచారణ హైకోర్టు వాయిదా వేసింది. విజయవాడ ధర్నాచౌక్లో ధర్నాకు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలయింది. హైకోర్టులో పిటిషన్ ఏపీ విద్యుత్ ఉద్యోగులు దాఖలు చేసారు. విద్యుత్ ఉద్యోగులకు ఎస్మా వర్తిస్తుందన్న ప్రభుత్వం తరపు న్యాయవాది వాదించారు. ధర్నాకు అనుమతి ఇవ్వొద్దని కోరారు. ఏపీ విద్యుత్ ఉద్యోగులు, వెయ్యి మందితో ధర్నాకు అనుమతి కోరారు. న్యాయబద్ధ హక్కుల కోసం పోరాడుతున్నారని ఉద్యోగుల తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. శాంతిభద్రతల సాకుతో పోలీసులు అనుమతులు నిరాకరిస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. న్యాయవాది మాధవరావు, విద్యుత్ ఉద్యోగుల తరపున వాదనలు వినిపించారు. 500 మందితో ధర్నా అంశాన్ని పరిశీలించండని ఉద్యోగులకు హైకోర్టు సూచించింది. తరువాత విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.




## టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యునిగా
### ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రమాణస్వీకారం

**తిరుమల**
టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి శుక్రవారం తిరుమల శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు ఎక్స్-అఫిషియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత జేఈవో సదా భార్గవి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈవో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం జేఈవో శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు లోకనాథం, గోవిందరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి బిల్లుల కోసం నిరసన

**ఒంగోలు**
నీటి బిల్లులు చెలించలేదని వెంటనే చెల్లిచాలని కోరుతూ అధికార పార్టీ సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, నాయకులు నిరసనకు దిగారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు 2019 నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా నీటి తోలకాలు జరుపుతున్నారు. అయితే అప్పటి నుండి నేటి వరకు అందుకు సంబంధించిన బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం అందజేయకపోవడంతో అప్పులపాలవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తూ పంచాయతీరాజ్ కార్యాలయం ఆవరణంలో నిరసనకు దిగారు. సుమారు 100 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నట్లు వారు ఆరోపిస్తూ నిరసన తెలిపారు

## హోంమంత్రిని మార్చండి
### ఎమ్మెల్యే రాజాసింగ్

హోం మంత్రి మహమూద్ అలీని మార్చాలి. తెలంగాణా మడర్స్ అడ్డగా మారింది. రోజుకో హత్య, దోపిడీ జరుగుతోందని ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. తెలంగాణ లో హోమ్ మినిస్టర్ రబ్బర్ స్టాంప్ హోమ్ మినిస్టర్. ఒక్కసారి ఉత్తరప్రదేశ్ వెళ్లి చూడండి.. ముఖ్యమంత్రి ఎలా ఉండాలో.. హోంమంత్రి ఎలా పనిచేయాలో. ఎంఐఎంకు కు వ్యతిరేకంగా మాట్లాడితే హత్యలు చేస్తారా..? సీఎం కేసీఆర్ వెంటనే హోమ్ మంత్రిని మార్చాలి. హత్య చేస్తే పనిష్మేట్ ఎలా ఉండాలో రౌడీలకు మేము చూపిస్తామని అన్నారు.

## నల్గొండ మహిళా రికార్డు

**నల్గొండ, సెప్టెంబర్ 1**
వ్యక్తిలో ప్రతిభకు వయసుతో సంబంధం లేదంటూ అనేక మంది తమ ప్రతిభాపాటవాలతో నిరూపిస్తున్నారు. మరికొందరు తమకు సొంతమైన ప్రతిభతో ప్రముఖంగా వార్తల్లో నిలవడమే కాదు.. ఏకంగా ప్రపంచ ఖ్యాతిగాంచుతున్నారు. తాజాగా తన ప్రతిభ పాటవాలతో రచయితగా నల్లగొండ జిల్లాకు చెందిన మహిళ లెక్చరర్ గిన్నిస్ బుక్ రికార్డులో చోటు దక్కించుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద పుస్తకానికి 200 ఆర్టికల్స్ రాసి ఆమె ఈ బుక్ కు ఎడిటర్ గా వ్యవహరించింది. ప్రపంచంలోనే అతిపెద్ద పుస్తకం ఏంటి..? ఆ మహిళ రచయిత ఎవరు.. పూర్తి వివరాలను తెలుసుకుందాం..నల్లగొండ జిల్లా అనుముల మండలం హజారీగూడెం గ్రామానికి చెందిన జుహీదా బేగం.. నిరుపేద కుటుంబంలో జన్మించింది. చిన్నతనం నుంచే చదువులో ముందుండేది. పీజీ చేసిన జుహీదా బేగం.. హైదరాబాద్‌లోని హయతనగర్ డిగ్రీ కాలేజీలో పొలిటికల్ సైన్స్ లెక్చరర్ గా పని చేస్తోంది. రాచకొండ ఎన్ఎస్ఎస్ పీవో గైడ్ గా విధులు నిర్వర్తిస్తోంది. తమిళనాడులోని ఈఎస్ఎన్ పబ్లికేషన్స్ 100100 పేజీలతో షీ ఫర్ హర్ సెల్ఫ్ అనే పేరుతో పుస్తకాన్ని ప్రచురించింది. ఈ పుస్తకం ప్రపంచంలోనే అతిపెద్ద గ్రంథంగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కెక్కింది. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రంధానికి 200 ఆర్టికల్స్ రాయడంతో పాటు ఎడిటర్ గా జుహీదా బేగం వ్యవహరించింది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద పుస్తకంలో భాగస్వామి అయిన మహిళ రచయితగా జుహీదా బేగం గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంది. గత నెల 28వ తేదీన చెన్నైలో జరిగిన కార్యక్రమంలో జహీదా బేగంకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నుంచి అధికారిక పత్రంతో పాటు ప్రశంస పత్రాన్ని గిన్నిస్ బుక్ ప్రతినిధులు అందజేశారు. తమ గ్రామానికి చెందిన మహిళ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకోవడంతో హజారిగూడెంలో సంబరాలు జరుపుకున్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకోవడం సంతోషంగా ఉందని జుహీదా బేగం చెబుతున్నారు. ఈ రికార్డును తన తండ్రి దస్తగిరికి అంకితం చేస్తున్నట్లు ఆమె చెప్పారు.

## భార్యపై కొడవలితో దాడి

**మదనలపల్లె**
మదనపల్లె పట్టణంలోని బాపూజీ పార్కు వద్ద భార్యతో భర్త గొడవపడి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాపూజీ పార్కు ఎదురుగా కాపురం ఉంటున్నా రఘు, తన భార్య లక్ష్మీదేవి పండ్ల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వీరు ఇంటిలో చిన్న పాటి గొడవ పడ్డారు. ఆమె రోడ్డుపైకి రావడంతో కోపంతో ఊగిపోయిన భర్త పైశాచికంగా కొడవలితో వెంటపడి తరిమి నరికి, చంపడానికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న స్థానికులు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేసినా వినకుండా కొడవలితో దాడి చేయడంతో ఆమె అక్కడే రక్తపు మడుగులో కుప్పకూలి కోమాలోకి వెళ్ళింది. స్థానికులు ఆమెను హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హడలెత్తిస్తున్న ఒంటరి ఏనుగులు

**విజయనగరం, సెప్టెంబర్ 1:**

పార్వతీపురం మన్యం జిల్లాలో ఒంటరి ఏనుగు బీభత్సంతో హడలెత్తిపోతున్నారు మన్యం వాసులు. గత కొన్నేళ్లుగా ఏజెన్సీ వాసులను ముప్పుతిప్పలు పెడుతోంది ఏనుగుల గుంపు. నిన్న మొన్నటి వరకు ఎనిమిది ఏనుగుల గుంపు కలిసికట్టుగా సంచరిస్తే.. ఇప్పుడు ఆ గుంపు నుండి హరి అనే ఏనుగు విడిపోయి గుంపుకు దూరంగా ఉంటుంది. నిత్యం గుంపులో ఉండే ఏనుగు ఒక్కసారిగా దూరం కావడంతో రెచ్చిపోయి నానా హంగామా చేస్తోంది. ఏనుగు సంచారంతో స్థానికులు భయాందోళనలకు లోనవుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా పెద్దఎత్తున ఘీంకారాలు చేస్తూ గ్రామాలపై పడుతుంది ఏనుగు. పంట నష్టం చేయడంతో పాటు గ్రామాల్లోని పశువుల పై దాడి చేస్తుంది. పశువుల సాలలను, పంట పొలాలను ధ్వంసం చేస్తుంది.ఎప్పుడైనా గుంపు నుండి తప్పిపోతే ఒక రోజు, రెండు రోజుల్లో గుంపులో కలిసిపోయే ఏనుగు ఈ సారి మాత్రం సుమారు పది రోజులు దాటినా గుంపు వైపు కన్నెత్తి చూడటం లేదు. గుంపులో కలవడానికి కూడా ప్రయత్నించడం లేదు. అంతేకాకుండా రెచ్చిపోయి హల్ చల్ చేస్తుంది. దీంతో అటవీశాఖ అధికారులు ఒంటరిగా తిరుగుతున్న ఏనుగు పై దృష్టి సారించారు. అలాగే ఏనుగుల గుంపు పై కూడా ట్రాకర్స్ తో మరింత నిఘా పెంచారు. అలా ఏనుగుల పై పర్యవేక్షణ పెంచడంతో ఏనుగుల గుంపు నుండి హరి అనే ఏనుగు దూరం కావడానికి ఓ ఆసక్తికర విషయాన్న తెలుసుకున్నారు.ఏనుగు గుంపుకు దూరంగా ఎందుకు ఉంటుంది.. ఏజెన్సీలో సంచరిస్తున్న ఏనుగులు మొత్తం ఎనిమిది. ఈ ఎనిమిది ఏనుగుల గుంపులో ఒక మగ ఏనుగు ఉండగా, మిగతా ఏనుగులు అన్నీ ఆడ ఏనుగులే. అయితే ఆ ఆడ ఏనుగుల్లో ఇప్పుడు రెండు ఏనుగులు గర్భం దాల్చాయి. అలా ఆడ ఏనుగులు గర్భం దాలిస్తే మగ ఏనుగు సంతానోత్పత్తి సమయం వచ్చే వరకు వాటికి దూరంగా ఉంటుంది. గర్భం దాల్చిన తరువాత సుమారు మూడు వందల రోజుల తరువాత సంతానోత్పత్తి జరుగుతుంది. అలా ఆడ ఏనుగులు గర్భం దాల్చడంతో అందుకు కారణమైన మగ ఏనుగు ఆడ ఏనుగులకు దూరంగా ఉంది. అలా దూరం అయిన ఏనుగు తిరిగి సంతానోత్పత్తి సమయంలో మాత్రమే గుంపులోకి వస్తుంది. అలా గుంపుకు దూరం అయిన ఏనుగు ప్రస్తుతానికి ఒంటరిగా ఉంటూ తీవ్ర వేదనకు గురవుతుంది.మగ ఏనుగు.. తమ ఏనుగుల గుంపును గుర్తు చేసుకుంటూ రెచ్చిపోయి ఘీంకారాలు చేస్తూ గ్రామాలపై పడుతుంది. దీంతో కొమరాడ, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండలాల్లో ఏనుగు సంచారంతో స్థానికులకు కంటి మీద కునుకు ఉండటం లేదు. బయటకు రావాలంటేనే భయపడి పోతున్నారు. మరోవైపు అటవీశాఖ ట్రాకర్స్ ఏనుగుల గుంపుతో పాటు ఒంటరిగా ఉన్న మగ ఏనుగును కూడా ట్రాక్ చేస్తూ స్థానికులను అప్రమత్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న భయానక పరిస్థితుల నేపథ్యంలో ఇలా ఎన్నాళ్లు గడపాలి, ఏమి చేయాలో తెలియక బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు జిల్లావాసులు. ఇప్పటికే ఎనిమిది ఏనుగుల గుంపుతో ప్రాణాలు గుప్పెట్లో బ్రతుకుతున్న జిల్లా వాసులకు మరో రెండు ఏనుగులు జన్మిస్తే ఏనుగుల సంఖ్య పెరిగి మరింత ఇబ్బందికర పరిస్థితులు తప్పవని భయపడిపోతున్నారు స్థానికులు.

చిత్తూరులో కొనసాగుతున్న ఆపరేషన్ గజ

ఏపీ- తమిళనాడు సరిహద్దుల్లో గజరాజులతో జాగ్రత్తగా ఉండాలి' అంటూ బోర్డర్ గ్రామాల ప్రజలకు ఫారెస్ట్ అధికారుల హెచ్చరిస్తున్నారు. అవును, కర్ణాటక- ఆంధ్రప్రదేశ్- తమిళనాడు సరిహద్దుల్లో మదపుటేనుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో హల్చల్ చేసింది ఒంటరి ఏనుగు. శ్రీ రంగం పల్లి, చీలాపల్లి ప్రాంతాల్లో తెల్లవారు జామున 5 గంటల సమయంలో కార్తీక్ అనే యువకుడిపై ఆ ఏనుగు దాడి చేసింది. ఇంకా 10 ఆవులను తొక్కి చంపింది. అలాగే చీలాపల్లి దగ్గర పొలంలో పని చేసుకుంటున్న వెంకటేష్- సెల్వి అనే దంపతులపై దాడి చేసి చంపింది.మరో వైపు తమిళనాడు సరిహద్దు ప్రాంతం కోడేనత్తం గ్రామానికి చెందిన వసంత అనే మహిళపై కూడా దాడి చేసింది. ఈ ఘటనలో మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. అంతటితో ఆగకుండా 190 రామాపురం దగ్గర ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేసింది ఒంటరి ఏనుగు. ఇప్పటి వరకు ఒంటరి ఏనుగుల దాడికి ఆరుగురు బలైనట్లు చెప్తున్నారు అధికారులు.

197 రామాపురం సమీపంలో తిష్ట వేసిన బీభత్సం సృష్టిస్తున్న మదపుటేనుగును బంధించారు ఫారెస్ట్ అధికారులు. తమిళనాడు- ఆంధ్ర రాష్ట్రాల అటవీశాఖ అధికారులు సంయూక్తంగా ఆపరేషన్ గజ చేపట్టారు. జాయింట్ ఆపరేషన్‌లో గుడిపాల మండలం 197 రామాపురం దగ్గర ఒంటరి ఏనుగును మత్తు మందు ఇచ్చి బంధించారు. ఈ ఆపరేషన్‌లో కుంకీ ఏనుగులు కీలకంగా వ్యవహరించాయి. బంధించిన ఒంటరి ఏనుగును తిరుపతి జూ పార్కుకు తరలించారు. కౌండిన్య అభయారణ్యంలోని గుంపుల్లో ఇమడలేక వెలివేయబడ్డ దాదాపు 15కు పైగా ఒంటరి ఏనుగులు దారి తప్పి జనావాసాల్లో సంచరిస్తూ దాడులు చేస్తున్నాయని చెప్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాను ఫారెస్ట్ అధికారులు.కాగా, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కౌండిన్య అభయారణ్యంలో గజరాజుల గుంపులు దాదాపు 20కి పైనే ఉన్నాయి. మూడు రాష్ట్రాల సరిహద్దులోని కౌండిన్య అభయారణ్యంలో గజరాజుల సంఖ్య వందల్లో ఉంటుంది. దాదాపు 300 కిలోమీటర్ల మేర గజ రాజుల సామ్రాజ్యం ఉంటుంది. ఈ సీజన్ ఏనుగులకు మస్తు సమయం కావడంతో మధమెక్కిన ఏనుగులు మూడు నెలలు పాటు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి దాడులు చేయడం చేస్తాయని.. ఇలాంటి పరిస్థితి ప్రతి ఏటా జరుగుతుందని చెప్తున్నారు ఫారెస్ట్ అధికారులు. ఇంకా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఏపీలో పొత్తులు లెక్కలు

**ఏలూరు, సెప్టెంబర్ 1:**

ఏపీలో రానున్న ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీల పొత్తు ఉంటుందా? పొత్తు ఉంటే ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం జనసేన, బీజేపీలకు ఎన్ని అసెంబ్లీ సీట్లు కేటాయిస్తుంది? ఎన్ని లోక్ సభ స్థానాలు కేటాయిస్తుంది? అన్న ప్రశ్నలు తలెత్తడం సహజం. ఇప్పటికే పొత్తులో ఉన్న జనసేన, బీజేపీలు టీడీపీతో పొత్తు కోసం ఎన్ని సీట్లు డిమాండ్ చేస్తున్నాయి? ఇలా చాలా రోజులుగా ఇవే ప్రశ్నలు రాజకీయ సర్కిల్స్ లో సర్క్యులేట్ అవుతున్నాయి. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఈ అంశంపై మాట్లాడిన ప్రతిసారి, చంద్రబాబు బీజేపీ నేతలతో కలిసినా, పవన్ కళ్యాణ్ తో కలిసినా పొత్తు ఖరారైందని.. జనసేన-బీజేపీలకు కేటాయించిన సీట్లు ఇవేనంటూ కథనాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. అయితే తాజాగా ఢిల్లీలో జరిగిన తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ స్మారకార్థం రూ.100 నాణెం విడుదల కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమైన చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు చెప్పుకొచ్చారు.ఢిల్లీ పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు.. రాష్ట్రంలో ఓట్ల తొలగింపుపై ఈసీకి ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే బీజేపీతో తమకు వ్యక్తిగత శత్రుత్వం లేదని.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసమే బీజేపీతో విభేదించామని చెప్పారు. ఇక సమయం వచ్చినపుడు పొత్తుల గురించి చెప్తానని.. కాలమే పొత్తులను నిర్ణయిస్తుందని చంద్రబాబు చెప్పారు. కాగా, చంద్రబాబు అలా నడ్డాతో భేటీ అయ్యారో లేదో ఇలా జాతీయ మీడియా నుండి లోకల్ మీడియా వరకూ మళ్ళీ యథావిధిగా పొత్తులపై కథనాలు వండి వార్చాయి. బీజేపీ అనుకూల మీడియా ఈ అంశంపై స్పెషల్ ఫోకస్ పెట్టి మరీ ప్రసారాలు చేసింది. చంద్రబాబు బీజేపీతో పొత్తు కోసం చర్చలలో ఏకంగా బీజేపీకి 25 ఎమ్మెల్యే సీట్లు, 5 ఎంపీ సీట్లు ఆఫర్ చేశారని కథనాలు వదిలారు. దీంతో ఈ అంశం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అయితే ఈ వార్తా కథనాలన్నీ బీజేపీ అనుకూల మీడియా వండి వార్చినవేనన్న చర్చ కూడా సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. వాస్తవానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీకి 25 ఎమ్మెల్యే స్థానాలు, 5 ఎంపీ స్థానాలను టీడీపీ కేటాయిస్తుందనడం వాస్తవానికి దూరంగా ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. బీజేపీ కేంద్రంలో అధికార పార్టీ కావచ్చు కానీ ఏపీలో ఆ పార్టీకి కనీసమైన స్టేక్ కూడా లేదు. నిండా ఒక శాతం ఓటింగ్ కూడా లేదు. మరోవైపు ఒంటరిగానైనా ఈసారి టీడీపీ అధికారం దక్కించుకుంటుందని ఇప్పటికే పలు సర్వేలు పేర్కొన్నాయి. జనసేన-బీజేపీలతో కలిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని చెప్తూనే.. టీడీపీ ఒంటరిగా పోటీ చేసినా వందకు తగ్గకుండా స్థానాలను సొంతం చేసుకుంటుందని పలు సర్వేలు వెల్లడించాయి. మూడ్ ఆఫ్ ది నేషన్ పేర ఇండియా టుడే నిర్వహించిన సర్వేలో ఏపీలో పొత్తులతో సంబంధం లేకుండానే తెలుగుదేశం 15 లోక్ సభ స్థానాలలో విజయకేతనం ఎగుర వేస్తుందని పేర్కొంది. మరోవైపు బీజేపీ కలిసిరాకపోయినా పొత్తుకు జనసేన సిద్ధంగా ఉంది. బీజేపీని దూరం పెడితే.. పవన్ కళ్యాణ్ పొత్తు ఎటూ ఉంటుంది. అదనంగా వామపక్షాలు కూడా కలిసి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరి ఇన్ని అడ్వాంటేజీలు ఉండగా చంద్రబాబు బీజేపీకి ఏకంగా 25 అసెంబ్లీ స్థానాలు ఎలా కేటాయిస్తారు? ఎందుకు కేటాయిస్తారని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే జనసేన-బీజేపీలకు కలిపి కూడా అన్ని సీటు కేటాయించడం కూడా అనుమానమేనని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పొత్తులో భాగంగా బీజేపీకి తెలుగుదేశం అధినేత పాతిక అసెంబ్లీ స్థానాలు ఆఫర్ చేశారన్న ప్రచారం కేవలం బీజేపీ స్ట్రాటజీగానే భావించాల్సి ఉంటుందని అంటున్నారు.ప్రతి అంశాన్ని తమకు కావాల్సినట్లు మలచుకునే ప్రయత్నం చేసే బీజేపీ ఏపీలోపొత్తుల వ్యవహారాన్ని కూడా ఇదే విధంగా తమకు అనుకూలంగా మార్చుకొనే ప్రయత్నమే ఈ 25 సీట్ల ఆఫర్ కథనాలను పరిగణించాల్సి ఉంటుందని చెబుతున్నారు. అన్నిటికీ మించి మోదీ హవా బ్రహ్మాండంగా వీచిన 2014 ఎన్నికల సమయంలోనే తెలుగుదేశం ఆ పార్టీకి కేవలం 9 అసెంబ్లీ స్థానాలు, మూడు లోక్ సభ స్థానాలు కేటాయించింది. మరి తొమ్మిదేళ్ల పాలన తరువాత దేశంలో మోదీ పాలనపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని భావిస్తున్న ప్రస్తుత తరుణంలో ఏపీలో బలంగా ఉన్న తెలుగుదేశం బీజేపీకి పొత్తులో భాగంగా ఏకంగా పాతిక స్థానాలను ఆఫర్ చేసిందంటే నమ్మడం కష్టమేనని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# కారెక్కిన కాంగ్రెస్ నాయకులు

**నెక్కొండ**

మండల కేంద్రం లోని ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులైన నాంపల్లి శ్రీను, శీలం వెంకన్న తో పాటు ముగ్గురు వార్డు మెంబర్లు, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు వంద కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, సమక్షంలో బి.అర్.ఎస్ లో చేరినారు.నేటితో ప్రతిపక్షమే లేని గ్రామంగా నాగారం.అభివృద్ధికి పట్టం కడుతూ నాయకులంతా ఐక్యంగా కలిసి వచ్చిన సందర్భం అన్ని గ్రామాలు ఇదే విధంగా ఒకే కట్టుపై నిలవాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే నిత్యం రాజకీయ ఘర్షణలతో నువ్వా నేనా..? అనే స్థాయి నుండి మనమంతా ఒక్కటే..! అనే స్నేహపూర్వక వాతావరణం ద్వారా "ఒకే ఊరు ఒక్కటే పార్టీ" నినాదంతో ఒకే వేదికపై చిరకాల రాజకీయ ప్రత్యర్థులను ఏకం చేసి, నర్సంపేట నియోజక వర్గంలోనే "న్యూ ట్రెండ్" కు నాంది పలకలని నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అనంతరం కాంగ్రెస్ ను వీడి బి.అర్.ఎస్ లో చేరిన నాంపల్లి శ్రీను సీనియర్ నాయకులు (వార్డు మెంబర్), రేబల్లి లోకేష్, ఉనీద్రాతి వెంకన్న, రామడుగు రాజు, మద్దెబోయిన అశోక్, బోల్ల యకయ్య, యలగందుల సోమయ్య, గాడ్ల చినబాలయ్య, ఉప్పలి బ నాంపల్లి రాజు, సహదేవ్, వీరు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# గంగవరం పోర్టు కార్మికుల చర్చలు సఫలం

**విశాఖపట్నం**

విశాఖ గంగవరం పోర్టు కార్మికుల నేతలతో చర్చలు సఫలం అయ్యాయని మంత్రి గుడివాడ అమ ర్నాథ్ తెలిపారు.విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అమర్నాథ్ సమక్షంలో అఖిలపక్షంతో జరిగిన చర్చలు సఫలం అయ్యాయి.ఈ సంద ర్భంగా మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ..గంగవరం పోర్టు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని అన్నారు. రేపటి నుంచి కార్మికు లు విధులకు హాజరు అవుతారని చెప్పారు.రెండు వేల రూపాయల ఇంక్రి మెంట్,10 వేల రూపాయలు బోనస్ చెల్లించేందు కు గంగవరం పోర్ట్ యాజ మాన్యం అంగీకరించిందని తెలిపారు.25లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిం పు నాలుగు కార్పొరేట్ ఆస్ప త్రులతో వైద్య సేవలు కల్పిస్తామన్నా రు.సమ్మె సమయంలో 22రోజులకు వేతనం చెల్లింపు ఉంటుందన్నారు. కార్మికులకు మేజర్ హాస్పటల్లో మెడికల్ ఫెసిలిటీ కల్పిస్తామన్నా రు.ఆందో ళన చేసిన 5 గురు కార్మి కులను బేషరతుగా విధుల్లోకి తీసు కుంటామని మంత్రి అమర్నాథ్ తెలిపారు.

# మంత్రి పినిసే విశ్వరూప్ కుమారుడికి చేదు అనుభవం

**అమలాపురం**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ కు నిరసన సెగ తగిలింది. అమలాపురం మండలం కామనగరువులో ఆయనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం'లో భాగంగా కామనగరువుకు శ్రీకాంత్ వచ్చారు. దీంతో "మీ ఇంటి దహనంపై కేసుల పెట్టించి ఎందుకొచ్చారు?" అంటూ విశ్వరూప్ కుమారుణ్ని స్థానికులు నిలదీశారు. అమలాపురం అల్లర్లలో అన్యాయంగా ఇరికించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలు జైలులో పెట్టించి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మా గ్రామంలో పర్యటిస్తారని ఎదురు తిరిగారు. తమ ఇంటి దహనంతో తమకేం సంబంధమంటూ నిలదీశారు. స్థానికుల ఆగ్రహంతో విశ్వరూప్ కుమారుడిని అధికారులు పక్కకు తీసుకెళ్లారు.

# కాంగ్రెస్ డిక్లరేషన్ ఒక బూటకం

**హైదరాబాద్**




ఎన్నికలకు ముందు దళితులను ,గిరిజనులను కాంగ్రెస్ డిక్లరేషన్ పేరిట మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. దేశం లో 40 కోట్ల మందికి పైగా దళిత ,గిరిజనులు ఉన్నారు. .50 సంవత్సరాలకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దళిత ,గిరిజనులను మోసం చేసింది ,వంచించి ఓట్లు వేసుకుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

శుక్రవారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మాటలు నమ్మేందుకు దళిత గిరిజనులు అమాయకులు కారు. మల్లికార్జున్ ఖర్గే ఈ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను తెలంగాణ లో కాదు విడుదల చేయాల్సింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ..దేశ వ్యాప్తంగా ఈ డిక్లరేషన్ విడుదల చేయాలి. .కాంగ్రెస్ డిక్లరేషన్ ఎవ్వరూ నమ్మేలా లేదు. .ఇన్నేళ్లు ఈ పథకాలు అమలు చేయాలని కాంగ్రెస్ కు ఆలోచన ఎందుకు రాలేదు. .కాంగ్రెస్ హాయం లో దళిత గిరిజన విద్యార్థుల కోసం ఇన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు కాలేజీలు పెట్టారా. మొత్తం 1006 రెసిడెన్షియల్ స్కూళ్ళు పెట్టాం. ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో దళిత గిరిజనులకు అడ్మిషన్లు దొరుకుతున్నాయంటే అది రెసిడెన్షియల్ విద్య ఫలితమే. .కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దళిత బంధు లాంటి పథకం ఎందుకు లేదు. కేసీఆర్ తరహా లో దళిత బంధు పెట్టాలని కాంగ్రెస్ నేతలు ఎందుకు ఆలోచించలే. దళితులకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ కు వచ్చి కాంగ్రెస్ నేతలు దళిత గిరిజనులకు డిక్లరేషన్ విడుదల చేస్తారు. దళిత బంధు కోసం 12 లక్షల రూపాయలు కాదు కాంగ్రెస్ కు దమ్ముంటే తమ పాలిత రాష్ట్రాల్లో ఐదు లక్షలు ఇస్తే చాలు. .కేవలం ఎన్నికలు ఉన్నాయనే తెలంగాణ లో డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోంది. కాంగ్రెస్ కు ఓట్ల మీద ప్రేమ తప్ప దళితుల మీద లేదు. .దళిత గిరిజనులకు దేశం లో ఎక్కడా లేని సంక్షేమం అమలవుతోంది. కాంగ్రెస్ నేతల ఆపద మొక్కులను ఎవ్వరూ నమ్మరని అన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్ ఓ బూటకం. .దళిత బంధు లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోంది అనేది దుష్ప్రచారం మాత్రమే. .ఎన్నికలు ఎలా వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# ఉద్యమంలో ఎన్నారైల పాత్ర అమోఘం



**వాషింగ్టన్ డీసీ**

మన ప్రాంతం బాగుండాలి అనుకునే వాళ్ళే విశ్వమానవ సౌభ్రాతృత్వం కోరుకుంటారు. ఉద్యమసారథి, ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశంలో రాష్ట్ర పునర్నిర్మాణంలో అద్భుతాలను సృష్టించగలుగుతున్నాం. రాష్ట్ర ప్రగతి అప్రతిహతంగా కొనసాగుతున్నదని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో నాలుగో రోజు వాషింగ్టన్ డీసిలో తెలంగాణ ఎన్నారైలు ఏర్పాటుచేసిన మీట్ అండ్ గ్రీట్ లో మంత్రి పాల్గోన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్, ఎన్ఆర్ఐలు జయంత్ చల్లా, భువనేష్, రవి పల్లా, ఈశ్వర్ బండా తదితరులు పాల్గోన్నారు.మంత్రి మాట్లాడుతూ నీటిని ఒడిసిపట్టుకుని దానిని వ్యవసాయ అభివృద్ధికి వాడింది కాకతీయ రాజులు. రాష్ట్రం ఏర్పాటు తరువాత మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి, నూతన ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రంలో సాగునీటి ముఖచిత్రం మారిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ఇంజనీరింగ్ అద్భుతం అని కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఇంజనీర్లు ప్రశంసించారని అన్నారు. కంట్రోల్ బియ్యానికి ఎదురుచూసిన తెలంగాణ ఇవ్వాళ దేశానికి అన్నం పెట్టే స్థాయికి చేరుకున్నది. తెలంగాణ ఇవ్వాళ బియ్యం ఉత్పత్తిలో పంజాబ్ను దాటింది. తెలంగాణలో ఇవ్వాళ ఎటు చూసినా ధాన్యపు రాశులు. చిన్న కమతాల వల్ల ఫార్మ్ మెకనైజేశన్ కొంచెం క్లిష్టం. ఉబరైజేషన్ ఆఫ్ అగ్రికల్చర్ రావాలి. దాని దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టినం. వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు రావాలి. వాటిని రాష్ట్రం తరపున ప్రోత్సహిస్తాం. వ్యవసాయ ఎగుమతులు ప్రోత్సహిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ మీద దృష్టి పెట్టినం. ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహాలు మొదలైనాయి. అన్ని పంటలకు అవసరమైన భూములు, వాతావరణం తెలంగాణ లో ఉన్నాయి. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఇస్తుంది. నూనెల దిగుబడుల మీద కేంద్రం పెట్టే లక్షల కోట్ల రూపాయలు దేశీయ రైతులకు ఇస్తే, నాలుగేళ్లలో వంట నూనెల్లో స్వయం సమృద్ధి సాధించగమని అన్నారు.

# హైదరాబాద్ ను వీడని డ్రగ్స్ భూతం

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

హైదరాబాద్ మహానగరాన్ని డ్రగ్స్ బెడద పీడిస్తోంది. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలించడానికి తెలంగాణ నార్కోటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ పేరిట ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి దాడులు చేస్తున్నప్పటికీ తెలంగాణలోకి డ్రగ్స్ రవాణా వినియోగం విపరీతంగా పెరిగిపోతుంది. మరి ముఖ్యంగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కేసులు భారీగా నమోదు అవుతున్నాయి. ఆగస్టు 31 గురువారం నాడు మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్‌లో డ్రగ్ పార్టీ నిర్వహిస్తుండగా పోలీసుల రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వెంకట్ బాలాజీ మురళి తో పాటు ఇద్దరు యువతులను డ్రగ్స్ సేవిస్తుండగా పట్టుకున్నారు. సినిమా లింకులతో ఉన్న డ్రగ్స్ పార్టీ అవ్వడం వల్ల పెద్ద సంచలనంగా మారింది. దాంతోపాటే గురువారం ఒక్కరోజే హైదరాబాదులో రెండు డ్రగ్ కేసులు నమోదయ్యాయి.

మాదాపూర్ లో జరిగిన సినిమా ఇండస్ట్రీ డ్రగ్ పార్టీలో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. వెంకట్ ని విచారించగా డ్రగ్స్ వినియోగం తో పాటు రవాణా సప్లై చేస్తున్నట్టుగా వెల్లడైంది. ఇప్పటికే సినిమా ఇండస్ట్రీలోని పలువురికి వెంకట్ డ్రగ్స్ సప్లై చేసినట్టుగా పోలీసులు కూపీ లాగారు. ఒక్క పార్టీలో నాలుగు రకాల డ్రగ్స్ పట్టుబడడంతో వీరికి పెద్ద డ్రగ్స్ నెట్వర్క్ ఉన్నట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. నైజీరియాలతో వీళ్లకు డైరెక్ట్ కాంటాక్ట్ ఉన్నట్టుగా వాళ్ల ద్వారానే డ్రగ్స్ కొనుగోలు చేసినట్టుగా తేలింది. గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొదట బాలాజీని అరెస్టు చేయగా మాదాపూర్‌లో నిర్వహిస్తున్న డ్రగ్స్ పార్టీ సమాచారం అందటంతో నార్కోటిక్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.బాలాజీ, వెంకటరత్నారెడ్డి, మురళి అరెస్ట్ చేసి 2 యువతులని రిహాబిలిటేషన్ సెంటర్ కి తరలించారు.గతంలో నేవీలో ఉద్యోగం చేసిన బాలాజీ ఈ పార్టీకి మెయిన్ గా డ్రగ్స్ సప్లై చేశాడు. ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్ నుంచి 2.8 గ్రాముల కోకైన్, 6 ఎల్ ఎస్ డి బోల్ట్, 25 ఎస్టాకి పిల్స్ , 72,000 నగదు, ఐదు సెల్ ఫోన్లు రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. తరచూ ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్ లో బాలాజీ పార్టీలు నిర్వహిస్తున్నట్టు తేలింది. హైదరాబాద్ బెంగళూరులో ఉన్న డ్రగ్ పెడ్లర్లతో బాలాజీకి సంబంధాలు ఉన్నట్టు బాలాజీ ఒప్పుకున్నాడు. నైజీరియన్లతో బాలాజీకి నేరుగా సంబంధాలు ఉన్నాయి. బెంగళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ ను తీసుకువచ్చి విక్రయిస్తున్నడు బాలాజీ.వెంకట్ సాయంతో సినీ పరిశ్రమలో పలువురు కీలక వ్యక్తులకు బాలాజీ డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. బాలాజీ నలుగురు వ్యక్తుల నుంచి తరచూ డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నాడు. సినీ ఫైనాన్షియర్ వెంకట్ రెగ్యులర్ గా డ్రగ్స్ వాడే అలవాటు ఉంది. ఇద్దరు కలిసి తరచూ డ్రగ్ పార్టీలు నిర్వహిస్తున్నారు. ఫ్రెష్ లివింగ్ అపార్ట్మెంట్ లో డ్రగ్ పార్టీలో అమ్మాయిలను సైతం సప్లై చేశాడు. గుడిమల్కాపూర్ పిఎస్ లో బాలాజీని అరెస్టు చేసిన పోలీసులు బాలాజీ సమాచారం ద్వారా మాదాపూర్ అపార్ట్మెంట్ పై రైడ్ చేసిన పోలీసులు. నలుగురు డ్రగ్ సప్లయర్లతోపాటు, ముగ్గురు నైజీరియన్లు మరో 18 కస్టమర్ల పాత్ర కూడా ఉంది. సినిమాల్లో అవకాశం పేరుతో ఢిల్లీ నుంచి ఇక్కడికి యువతులను రప్పించి వాళ్ళతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు.మరో పక్క బోరబండలు గంజాయి ప్యాకెట్లు అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. బోరబండ ప్రాంతంలోని ఇందిరానగర్ లో నివాసముండే పాత నేరస్తుడు మహమ్మద్ అజ్మత్ బాబా బుధవారం రాత్రి తన ఇంటి వద్ద గంజాయి అమ్ముతున్నాడని తెలిసి బోరబండ ఎస్సై మనోజ్ కుమార్, వేస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రంజిత్ కుమార్, సిబ్బంది కలిసి పట్టుకున్నారు. అతని వద్ద చిన్నచిన్న ప్యాకెట్లలో ఉన్న గంజాయి 840 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. ఇతని పైన ఎన్ డి పి ఎస్ యాక్ట్ లో కేసు నమోదు చేసుకొని అరెస్టు చేసి చంచలగూడ జైలుకు తరలించారు

# టీఎస్ఆర్టీసీ చరిత్రలో ఆల్ టైం రికార్డు

**రాఖీ పౌర్ణమి పర్వదినం నాడు**
**రూ.22.65 కోట్ల రాబడి**
**40.92 లక్షల మందిని క్షేమంగా**
**గమ్యస్థానాలకు చేరవేసిన సంస్థ**
**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 104.68**
**శాతం ఓఆర్ నమోదు**

**హైదరాబాద్**

రాఖీ పౌర్ణమి పర్వదినం నాడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) సరికొత్త రికార్డులను నమోదు చేసింది. నిన్న ఒక్క రోజే రూ.22.65 కోట్ల రాబడి సంస్థకు వచ్చింది. ఆర్టీసీ చరిత్రలో ఇదే ఆల్ టైం రికార్డు. గత ఏడాది రాఖీ పండుగ(12.08.2022) నాడు రూ.21.66 కోట్ల ఆదాయం సమకూరగా.. ఈ సారి దాదాపు రూ.కోటి వరకు అదనంగా ఆర్జించింది. ఈ రాఖీ పౌర్ణమి నాడు రికార్డు స్థాయిలో 40.92 లక్షల మంది టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. గత ఏడాది కన్నా లక్ష మంది అదనంగా రాకపోకలు సాగించారు. ఒక్క రోజులో ఇంత పెద్ద ఎత్తున ప్రయాణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అలాగే, గత రాఖీ పండుగతో పోల్చితే 1.23 లక్షల కిలోమీటర్లు అదనంగా ఈ సారి ఆర్టీసీ బస్సులు తిరిగాయి. 2022లో రాఖీ పండగ నాడు 35.54 లక్షల కిలోమీటర్లు తిరగగా.. ఈ సారి 36.77 లక్షల కిలో మీటర్లు నడిచాయి.20 డిపోల్లో 100 శాతానికి పైగా ఓఆర్ఆక్యూపెన్సీ రేషియా(ఓఆర్) విషయానికి వస్తే.. ఉమ్మడి నల్లగొండ జిల్లా గత ఏడాది రికార్డును పునరావృతం చేసింది. 2022లో రాఖీ పండుగ నాడు 101.01 ఓఆర్ సాధించగా.. ఈ సారి 104.68 శాతం రికార్డు ఓఆర్ నమోదు చేసింది. ఆ జిల్లా పరిధిలోని 7 డిపోల్లో నార్కెట్ పల్లి మినహా మిగతా డిపోలు 100 శాతానికిపైగా ఓఆర్ సాధించాయి. నల్లగొండ తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ రాఖీ పౌర్ణమికి 97.05 శాతం ఓఆర్ నమోదైంది. ఆ జిల్లాలో 9 డిపోలు ఉండగా.. 6 డిపోలు 100కిపైగా ఓఆర్ సాధించడం విశేషం. అలాగే, ఉమ్మడి మెదక్, మహబూబ్ నగర్, కరీంనగర్ జిల్లాల్లో 90 శాతానికి పైగా ఓఆర్ నమోదైంది. రాఖీ పౌర్ణమి నాడు రాష్ట్రంలోని 20 డిపోల్లో ఓఆర్ 100 శాతానికి పైగా దాటింది. ఆయా డిపోల్లో బస్సులన్నీ ప్రయాణికులతో నిండిపోయాయి. హుజురాబాద్, నల్లగొండ, భూపాలపల్లి, హుస్నాబాద్, పరకాల, కల్వకుర్తి, తొర్రూర్, మహబుబాబాద్, మిర్యాలగూడ, దేవరకొండ, యాదగిరిగుట్ట, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, కోదాడ, నర్సంపేట, సూర్యాపేట, దుబ్బాక, జనగామ, సిద్దిపేట, గోదావరిఖని, షాద్ నగర్ డిపోలు 100 శాతానికిపైగా ఓఆర్ సాధించాయి. రాష్ట్రంలో రికార్డుస్థాయిలో అత్యధికంగా ఒక కిలోమీటర్ కు రూ.65.94ను వరంగల్-1 డిపో, రూ.65.64ను భూపాలపల్లి డిపో సాధించింది. ఈ రెండు కూడా సంస్థ చరిత్రలోనూ ఎర్నింగ్స్ పర్ కిలోమీటర్ (ఈపీకే) ఆల్ టైం రికార్డు గమనార్హం. "ప్రజా రవాణా వ్యవస్థ వెంటే తాము ఉన్నామని ప్రజలు మరోసారి నిరూపించారు.

గత ఏడాది మాదిరిగానే ఈ సారి రాఖీ పౌర్ణమికి కూడా సంస్థకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఒక్క రోజులో దాదాపు 41 లక్షల మంది ప్రయాణికులు సంస్థ బస్సుల్లో రాకపోకలు సాగించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి సంస్థ తరపున పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ప్రజల ఆదరణ, పోత్సాహం వల్ల ఈ సారి ఎన్నో రికార్డులు నమోదయ్యాయి. ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆర్టీసీల చరిత్రలో ఒక్క రోజులో రూ.22.65 కోట్ల రాబడి రాలేదు. గత ఏడాది రాఖీ నాడు 12 డిపోలు మాత్రమే 100 శాతానికిపైగా ఓఆర్ సాధించగా.. ఈ సారి 20 డిపోలు నమోదు చేశాయి." అని టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ తెలిపారు. రాఖీ పండుగ నాడు ఎంతో నిబద్ధతతో సిబ్బంది పనిచేశారని, ముఖ్యంగా మహిళా ఉద్యోగులు రాఖీ పండుగ రోజును త్యాగం చేసి మరీ విధులు నిర్వర్తించారని గుర్తు చేశారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి.. వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారని చెప్పారు. ఎంతో మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను మెచ్చుకుంటూ తమకు, ఉన్నతాధికారులకు సందేశాలు పంపించారని పేర్కొన్నారు. "ప్రజలందరూ పండుగలు చేసుకుంటుంటే.. సంస్థ సిబ్బంది మాత్రం విధుల్లో నిమగ్నై వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారు. అందుకు రాత్రి పగలు తేడా లేకుండా పని చేస్తున్నారు. సంక్రాంతి, రాఖీ పౌర్ణమి, దసరా, తదితర ప్రధాన పండుగల్లో సిబ్బంది త్యాగం ఎనలేనిది. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. ప్రజల ఆదరణ, ప్రోత్సాహన్ని స్పూర్తిగా తీసుకుని రెట్టించిన ఉత్సాహంతో పని చేసి భవిష్యత్ లోనూ మరింతగా మెరుగైన, నాణ్యమైన సేవలందించాలి. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ప్రభుత్వ నమ్మకాన్ని కొల్పోకుండా మంచి ఫలితాలు వచ్చేలా పాటుపడాలి." అని టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ పిలుపునిచ్చారు.

# ఒకే రోజు 11, 700 మందికి డబుల్ రెడ్ రూమ్ ఇళ్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

తెలంగాణలోని పేదలు గౌరవంగా జీవించేలా రూపొందించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కల నెరవేరనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలో భాగంగా నిర్మాణం అయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సెప్టెంబర్ 2న లబ్ధిదారులకు అందించనున్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని 24 నియోజకవర్గాల్లో సెప్టెంబర్ నెల 2వ తేదీన 11,700 మంది లబ్ధిదారులకు డిగ్నిటీ డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ చేసేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒక్కొక్క నియోజకవర్గంలో 500 డిగ్నిటీ డబుల్ బెడ్ రూం ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక చేయడం జరిగింది. సెప్టెంబర్ 2వ తేదీన జిహెచ్ఎంసి పరిధిలో 9 లొకేషన్లలో రాష్ట్ర మంత్రులు, మేయర్, డిప్యూటీ స్పీకర్ ఆయా నియోజకవర్గంలో ఎంపిక చేసిన 11,700 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్ల డిగ్నిటీ కాలనీ లాటరీ ద్వారా కేటాయింపు చేస్తారు.

రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కెటిఆర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బహదూర్ పల్లి లో జరిగే పంపిణీ కార్యక్రమంలో గాజుల రామారం, బహదూర్ పల్లి, డి-పోచంపల్లి మొత్తం 1700 గృహాలు లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. అందులో గాజులరామారంలో నిర్మించిన 144 ఇళ్లను బహదూర్ పల్లి లో నిర్మించిన 356 గృహాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో మొత్తం 500 మందికి పంపిణీ చేస్తారు. డి-పోచంపల్లి లో నిర్మించిన 1200 గృహాలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 200 మంది లబ్దిదారులకు, సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన 500 మందికి, కూకట్ పల్లి నియోజకవర్గం కు చెందిన 500 మందికి మొత్తం 1700 మంది లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి: మంఖాల్-1 లొకేషన్ లో నిర్మించిన 2230 లబ్దిదారులకు గృహాలను పంపిణీ చేస్తారు. అందులో మాంఖాల్-1 లో నిర్మించిన 500 గృహాలను మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు పంపిణీ చేస్తారు. మాంఖాల్-2 లో నిర్మించిన 1730 గృహాలను మలక్ పేట్ నియోజకవర్గానికి చెందిన 50 మంది లబ్దిదారులకు, యాకత్ పుర నియోజకవర్గం కు చెందిన 500 మంది లబ్దిదారులు, చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చెందిన 230 మంది లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.

రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ: చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చెందిన బండ్లగూడ సర్వే నెం.82, 83/పి లొకేషన్లలో, బహదూర్ పుర నియోజకవర్గం పరిధిలోని ఫారూక్ నగర్ లొకేషన్ లో నిర్మించిన 770 గృహాలు ఎంపిక చేసిన లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. బండ్లగూడలో నిర్మించిన 270 గృహాలను చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కు చెందిన వారికి పంపిణీ చేస్తారు. ఫారూక్ నగర్ లో నిర్మించిన 500 గృహాలను బహదూర్ పుర నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.

రాష్ట్ర భూగర్భ గనులు, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పి.మహేందర్ రెడ్డి: రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి, బైరాగి గూడ-2 లొకేషన్లలో నిర్మించిన 356 ఇళ్లను నార్సింగి సర్వే నెం.117 లొకేషన్ లో 356 గృహాలను పంపిణీ చేస్తారు. అందులో నార్సింగి సర్వే నెం.117 లో నిర్మించిన 196 గృహాలు, బైరాగి గూడ-2 లో నిర్మించిన 160 గృహాలు మొత్తం 356 మంది లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.

రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నల్లగండ్ల సర్వే నెం.125 లొకేషన్ లో సాయి నగర్ హఫీజ్ పేట్ నల్లగండ్ల కాలనీకి సంబంధించిన 344 గృహాలు అందులో నల్లగండ్ల సర్వే నెం. 125 కాలనీకి చెందిన 216, సాయినగర్ హఫీజ్ పేట్ కు చెందిన 168 గృహాలు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.

ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీష్ రావు: పటాన్ చెరు నియోజకవర్గంలోని కొల్లూర్-1 లొకేషన్ లో 3,300 మంది లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. అందులో కొల్లూరు-1 కాలనీకి చెందిన 1500 గృహాలు ఖైరతాబాద్ నియోజకవర్గం 200, జూబ్లీహిల్స్ 500, శేరిలింగంపల్లి 156, రాజేంద్రనగర్ 144, పటాన్ చెరు 500 గృహాలు, అమీన్ పూర్-2 లో నిర్మించిన 1800 గృహాలను గోషామహల్ కు 500, నాంపల్లి 500, కార్వాన్ 500, ఖైరతాబాద్ 300 గృహాలు లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.


కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీల శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి: మేడ్చల్ నియోజకవర్గంలోని అహ్మద్ గూడ లొకేషన్ 1500 మంది లబ్దిదారులకు పంపిణీ చేస్తారు. అందులో మల్కాజ్ గిరి 500, ముషీరాబాద్ 500, సికింద్రాబాద్ 500 మంది లబ్దిదారులకు అందజేస్తారు.

జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి: ఉప్పల్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ లొకేషన్ లో 500 గృహాలను లబ్దిదారులకు అందజేస్తారు. శ్రీనగర్ కాలనీ సర్వే నెం.710/పి లొకేషన్ లో నిర్మించిన 500 గృహాలను ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు అందజేస్తారు.

రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు: మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతాప్ సింగారం లొకేషన్ లో 1000 గృహాలను ఎల్బీనగర్ నియోజకవర్గం కు 500, అంబర్ పేట్ నియోజకవర్గం కు 500 మంది లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.

# ధరణి పోర్టల్, ప్రజావాణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి

**పెద్దపల్లి**



నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని, జి. ఓ. 59 కింద రుసుము వసూలు, జీ.ఓ.58, 76 దరఖాస్తుల పరిశీలన, ధరణి పోర్టల్, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద రుసుము వసూలు, జీ.ఓ.58, 76 దరఖాస్తుల పరిశీలన, ఇంటి పట్టాల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టరేట్ లో ఆర్డీవో లు, తహసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ధరణి సమస్యలను, పెండింగ్ మ్యూటేషన్ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించే విధంగా, ఆదాయ, కుల ధృవీకరణ సర్టిఫికెట్లు ప్రజలకు సకాలంలో అందే విధంగా తహసిల్దారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 మొదటి దశ కింద రుసుము వసూలు ప్రక్రియ ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 రెండవ దశ కింద జిల్లాలో 840 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఇప్పటి వరకు 838 దరఖాస్తులు పరిశీలన పూర్తి చేశామని, రెండవ దశలో ఆమోదించిన దరఖాస్తు దారులు చెల్లించాల్సిన రుసుము వసూలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 కింద రెండవ దశలో 1414 దరఖాస్తులు వచ్చాయని, 1319 దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, అర్హులైన లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉత్తర్వు 76 కింద వచ్చిన 1893 దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన వారి నుంచి ప్రభుత్వం నిర్దేశించిన నామ మాత్రపు రుసుము వసూలు చేయాలని అదనపు కలెక్టర్ తహసిల్దార్లకు సూచించారు. ప్రతి మండలంలో పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను బూత్ స్థాయి అధికారులకు కేటాయించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఓటర్ జాబితాలో మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాల కు తరలి వెళ్లిన ఓటర్లు , డబల్ ఎంట్రీ ఓటర్ల పేరు తొలగించే సమయంలో భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు

# ఇవాళ్టి నుంచి టీచర్ల ట్రాన్స్ ఫర్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

సెప్టెంబర్ 2 నుంచి టీచర్ల బదిలీలు చేపట్టనుంది. ఈ మేరకు తెలంగాణ విద్యాశాఖ శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. టీచర్ల బదిలీలకు బుధవారం హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. అందుకోసం ప్రభుత్వం ఇప్పుడు కసరత్తు చేస్తున్నది. ఈ బదిలీల్లో ఉపాధ్యాయ దంపతులకు అదనపు పాయింట్లు కేటాయించనుంది.కాగా, తుది తీర్పునకు లోబడే టీచర్ల బదిలీలు జరగాలని హైకోర్టు ఆదేశించింది. కాబట్టి హైకోర్టు ఆదేశానుసారమే టీచర్ల బదిలీల ప్రక్రియ జరగనుంది. వాస్తవానికి విద్యాశాఖ టీచర్ల బదిలీల షెడ్యూల్‌ను జనవరిలో విడుదల చేసింది. ఫిబ్రవరిలోనే బదిలీలు చేపట్టాల్సి ఉన్నది. 59 వేల మందికిపైగా టీచర్లు బదిలీల కోసం దరఖాస్తు చేసుకొన్నారు. ఈ దశలో హైకోర్టు స్టే జారీచేయడంతో బదిలీలు నిలిచిపోయాయి.తాజాగా స్టే ఎత్తివేయడంతో బదిలీలు, పదోన్నతులకు పచ్చజెండా ఊపినట్టయింది. గతంలో బదిలీలకు కటాఫ్ తేదీని ఫిబ్రవరి 1గా ఖరారు చేశారు. తాజాగా ఈ గడువును సెప్టెంబర్ 1గా నిర్ణయించారు. దీంతో జూలై 2015 తర్వాత వారు కూడా తప్పనిసరిగా బదిలీ అవుతారు. కోర్టు వివాదాలతో కొన్ని నెలలుగా ఆగిన ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో తీసుకువచ్చిన జీవో 5 అమలను నిలిపివేస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది.ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియకు హైకోర్టు పచ్చ జెండా ఊపడంతో ఇక విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. శాసనసభ ఎన్నికలు కూడా సమీపిస్తుండడంతో సానుకూల నిర్ణయం దిశగా సర్కారు అడుగులు ఉంటాయని అంతా భావిస్తున్నారు. విద్యా సంవత్సరం మొదలై కేవలం రెండున్నర నెలలే కావడం... గత మార్చిలోనే దరఖాస్తులు స్వీకరించినందున మళ్లీ సవరణలకు అవకాశం ఇచ్చినా 20 రోజుల్లోనే బదిలీలు పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయవచ్చని విద్యాశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి.తాత్కాలికంగా పదోన్నతులు ఇవ్వాలని, తీర్పు తర్వాత బదిలీలు చేపట్టవచ్చని ఉపాధ్యాయ సంఘాలు కోరిన హైకోర్టు తీర్పు తర్వాత రెండింటిని కలిపే నిర్వహిస్తామని విద్యాశాఖ గత కొన్ని నెలలుగా చెబుతూ వచ్చింది. అయితే ఇప్పుడు బదిలీలపై స్టే ఎత్తివేస్తూ న్యాయస్థానం తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వం ఇందుకు సన్నాహాలు చేస్తుంది. ఒకవేళ ఉపాధ్యాయ సంఘాల నేతలు పది పాయింట్లు తొలగించడంపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఈ ప్రక్రియ చేపట్టేందుకు అవరోధం ఉన్నదని నిపుణులు భావిస్తున్నారు. సర్కారు తొలుత గెజిటెడ్ హెచ్ఎం లను బదిలీ చేస్తారు. తర్వాత హెచ్ఎం ఖాళీలను స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు భర్తీ చేస్తారు. సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు ఇచ్చి స్కూల్ అసిస్టెంట్ల స్థానాల్లో నియమిస్తారు. రాష్ట్రంలో 2015 జూలైలో బదిలీలు, పదోన్నతులు చేపట్టారు. 2018లో బదిలీ చేశారు. అంటే 8 సంవత్సరాల తర్వాత రెండోసారి పదోన్నతులు, ఐదేళ్ల తర్వాత సాధారణ బదిలీలు జరుగుతాయి. బదిలీలు, పదోన్నతులపై సంబంధించిన ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు వేర్వేరు ప్రకటనలు ప్రభుత్వానికి విన్నవిస్తున్నాయి. పదోన్నతుల ప్రక్రియ పూర్తయితేనే పూర్తికాలిల సంఖ్య తెలుస్తుందని అందువల్ల ఉద్యోగ నోటిఫికేషన్ ను పదోన్నతుల తర్వాత ప్రకటించాలని దీనివల్ల నిరుద్యోగులకు కూడా లాభం చేకూరుతుందని పలు సంఘాలు విజ్ఞప్తులు చేస్తున్నాయి.

# 16, 17 తేదీల్లో సీడబ్ల్యూసి మీటింగ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో కాంగ్రెస్ హైకమాండ్ వ్యూహాత్మత ఎత్తుగడతో ముందుకెళ్తోంది. కాంగ్రెస్ వర్కింగ్ కొత్త కమిటీ ఏర్పడిన తర్వాత మీటింగ్ నిర్వహించడం, అదీ కూడా హైదరాబాద్‌లో పెట్టడం ద్వారా భారీ యాక్షన్ ప్లాన్‌కే కాంగ్రెస్ సిద్ధమైనట్లు కనిపిస్తోంది. ఒకరిద్దరు కాదు.. దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ 39 మంది అగ్రనేతలు ఈ మీటింగ్‌కి హాజరవుతారు. ప్రత్యేకించి ఒకచోట మీటింగ్‌కి రాహులో, ప్రియాంకానో, సోనియానో ఒక్కరు హాజరుకావడమే కష్టం. అలాంటింది.. ఒకే వేదికపై ఆ ముగ్గురు కలిసి ఓ బహిరంగ సభను నిర్వహించడం ద్వారా తెలంగాణ ఎన్నికలకు భారీ బూస్ట్ ఇవ్వాలని ప్రయత్నిస్తోంది కాంగ్రెస్. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో సెప్టెంబర్ 16,17 తేదీల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని యోచిస్తోంది. 39 మంది జాతీయ స్థాయి అగ్రనేతలు ఈ మీటింగ్‌కి హాజరవుతారని అంచనా వేస్తున్నారు. సీడబ్ల్యూసీ కొత్త కమిటీ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌దే తొలి మీటింగ్ కానుంది. తెలంగాణ ఎన్నికలే టార్గెట్‌గా కార్యక్రమాల రూపకల్పనలో మునిగిన కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ 17న భారీ బహిరంగ సభ నిర్వహించాలని చూస్తోంది. సోనియా, రాహుల్, ప్రియాంకను సభకు ఆహ్వానించే యోచనలో టీపీసీసీ ఉంది. ముగ్గురినీ ఒకే వేదికపై ఉంచడం ద్వారా తెలంగాణ ఎన్నికలకు భారీ బూస్ట్ ఇవ్వాలని ప్రయత్నిస్తోంది కాంగ్రెస్. మరోవైపు, సెప్టెంబర్2న వైఎస్ఆర్ వర్ధంతి ఉండటంతో కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ సమావేశం వాయిదా పడింది. సెప్టెంబర్ 3న కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ సమావేశం జరగనుంది. తద్వారా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు వేగవంతం చేయనుంది. అభ్యర్థుల పూర్తి వివరాలను ఈ కమిటీ పరిశీలించనుంది. సెప్టెంబర్ 4న టీపీసీసీ స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. పీఈసీ సభ్యులతో వ్యక్తిగతంగా మాట్లాడనుంది.

అయితే, ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. పార్టీలో అంతర్గత పోరుకు చెక్ పెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో రేవంత్, ఉత్తమ్ గొడవ గురించి కూడా అధిష్టానం ఆరా తీసినట్లు తెలుస్తోంది. టికెట్ల విషయంపై మొదలైన గొడవ.. పరస్పర ఆరోపణల వరకు వెళ్లింది. కాంగ్రెస్ ఉదయ్‌పూర్ తీర్మానం ప్రకారం.. కుటుంబంలో ఒక్కరికే సీటు ఇవ్వనుంది. అయితే, కొంతమంది కుటుంబంలో రెండు సీట్లు ఆశిస్తుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఎన్నికల వేళ ఎలాంటి అంతర్గత పోరు లేకుండా వ్యూహాత్మకంగా అడుగులేసే ఆలోచనలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. గొడవలకు చెక్ పెట్టిన తర్వాతనే అభ్యర్థులను ప్రకటించనున్నట్లు సమాచారం..

# కీలక నేతలపై పోటీకి బీజేపీ సీనియర్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

తెలంగాణ బీజేపీ .. బీఆర్ఎస్ పార్టీతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయింది. ఇందులో భాగంగా ఈ సారి బీఆర్ఎస్ కీలక నేతలపై తమ పార్టీ ముఖ్య నేతలను నిలబెట్టాలనే ఆలోచన చేస్తున్నట్లుగా తెలుస్తోంది. బీజేపీ తొలి జాబితా రెడీ అయిందని.. ఈ జాబితాలో పదిహేను నుంచి ఇరవై వరకూ పేర్లు ఉంటాయని.. అన్నీ సంచలన అభ్యర్థిత్వాలేనని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ పై గజ్వేల్ లో తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఈటల రాజేందర్ చాలా కాలంగా చెబుతున్నారు. అంతే కాదు ఆయన గజ్వేల్ తరచూ పర్యటిస్తున్నారు. ఒకప్పటి సహచరులు అయిన వీరు పోటీ పడితే .. ఆసక్తికరంగా ఉంటుందని భావిస్తున్నారు. దీంతో గజ్వేల్ లో కేసీఆర్ పై పోటీకి ఈటల రాజేందర్ పేరును ఖరారు చేసినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో కేటీఆర్ పై సిరిసిల్లలో పోటీ చేసేందుకు బండి సంజయ్ పేరును ఖరారు చేసినట్లుగా చెబుతున్నారు. బండి సంజయ్ వేములవాడ నుంచి పోటీ చేయాలనుకున్నారు. కానీ కేటీఆర్ కు బలమైన పోటీ ఇవ్వాలంటే బండి సంజయ్ సరైన అభ్యర్థిగా భావించడంతో ఆయననే నిలబెడుతున్నారని చెబుతున్నారు. కామారెడ్డిలో కూడా కేసీఆర్ పై ఎంపీ అర్వింద్ పేరును పరిశీలిస్తున్నారు. ఆయన కూడా కేసీఆర్ పై దూకుడుగా వ్యవహరిస్తూ ఉంటారు.కేసీఆర్, కేటీఆర్ లపై మాత్రమే కాకుండా.. బీఆర్ఎస్ కీలక నేతలుగా ఉన్న వారందరిపైనా బీజేపీ ముఖ్య నేతలు పోటీ చేయనున్నారు. హరీష్ రావుపై సిద్దిపేటలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ను నిలబెట్టాలనే ఆలోచన చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి పై కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహబూబ్ నగర్ లో శ్రీనివాస్ గౌడ్ పై డీకే అరుణను పోటీ పెట్టే ఆలోచనలో ఉన్నారు. బీఆర్ఎస్ నేతల్లో మంత్రులపై పోటీ చేసే 15 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసేందుకు హైకమాండ్ రెడీ అవుతోందని తెలుస్తోంది. బీఆర్ఎస్ ముఖ్యులపై కీలక నేతల్ని పోటీకి పెడితే ఆయా స్థానాలపై ప్రత్యేకమైన హైప్ వస్తుంది. పోటీ కూడా ముఖాముఖిగా మారుతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రేసులో లేకుండా పోతారని భావిస్తున్నారు. దీని వల్ల బీజేపీకి మేలు జరుగుతుందనే అంచనాలో ఉన్నారు. ఇవే కాదని.. బీజేపీ వచ్చే ఎన్నికల్లో మరిన్ని కీలకమైన వ్యూహాలను అమలు చేయబోతోందని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కిషన్ రెడ్డి కూడా పోటీ చేయడం ఖాయం. అయితే ఏ స్థానం నుంచి పోటీ చేస్తారు.. ఎవరైనా బీఆర్ఎస్ కీలక నేతపై పోటీ చేస్తారా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# వరంగల్ లో బీజేపీ విమోచన దినోత్సవం

## హాజరుకానున్న అమిత్ షా

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

మరో మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీజేపీ అధిష్టానం తెలంగాణపై దృష్టి సారించింది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా మెజారిటీ స్థానాలు దక్కించుకుని తొలిసారి అధికారం దక్కించుకోవాలని యత్నిస్తోంది. అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షుడి మార్పు చేపట్టింది. ఆ తరువాత రాజకీయ సభలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే ఖమ్మం ఎస్?ఆర్ అండ్? బీజీఎన్?ఆర్ కళాశాల మైదానంలో ఇటీవల రైతు గోస – బీజేపీ భరోసా పేరుతో బహిరంగ సభకు నిర్వహించింది. ఈ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరై బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు చేశారు. తాజాగా మరోసారి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణాలో పర్యటించనున్నారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ నేతలు కార్యచరణ రూపొందిస్తున్నారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో కీలక అంశాలపై చర్చించనున్నారు. కేంద్రం ఆధ్వర్యంలో వరంగల్ వేదికగా అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. గతేడాది నుంచి సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ విమోచన దినంగా నిర్వహిస్తున్నారు. గత ఏడాది సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్రం అధికారికంగా నిర్వహించారు. అయితే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల నేపథ్యంలో ఈసారి వరంగల్‌లో తెలంగాణ విమోచన దినం నిర్వహించేందుకు ఆ పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర భద్రత దళాలతో వరంగల్‌లో కవాతు నిర్వహణకు ప్లాన్ రూపొందిస్తున్నారు. ఈ కవాతులో అమిత్ షా గౌర వందనం స్వీకరించనున్నారు. వరుసగా అమిత్ షా తెలంగాణ పర్యటనలు చేయడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోందిఖమ్మంలో ఆగస్టు 27న జరిగిన రైతు గోస– బీజేపీ భరోసా సభలో అమిత్ షా పాల్గొన్నారు. సీఎం కేసీఆర్, ఆయన కుటుంబంపై ఘాటు విమర్శలు చేశారు. కేసీఆర్ రజాకార్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. కేసీఆర్ 9 ఏళ్లుగా రజాకర్లతో కలిసి పాలన కొనసాగిస్తు న్నారని, ఆయనను సాగనంపాలంటే ప్రజలు బీజేపీకి మద్దతివ్వాలన్నారు. ఒవైసీ మద్దతు కోసం రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలగా, కమలం వికసిస్తుందని చెప్పారు. త్వరలో బీజేపీ ముఖ్యమంత్రి భద్రాద్రిలో పట్టు వస్త్రాలు సమర్పిస్తారని దీమా వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 475 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే.. మోదీ ప్రభుత్వం 900 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని సేకరించిందన్నారు. బియ్యం మీద కనీస మద్దతు ధర 67శాతం పెంచింది బీజేపీ ప్రభుత్వం. 11 కోట్ల మంది రైతులకు, 2.60 లక్షల కోట్ల కిసాన్ సమృద్ధి నిధిని అందిస్తోందని, 10వేల ఈఖూలను మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.

# కమలంలో కనిపించని దూకుడు...

**కరీంనగర్, సెప్టెంబర్ 1:**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన తర్వాత...తెలంగాణలో బీజేపీ శ్రేణులు వరుస కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళు తున్నాయి. అభ్యర్థుల ఎంపికలో మాత్రం...సరైన ప్రణాళికలతో ముందుకు వెళ్లలేకపోతోంది. ఒకవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ దూకుడు మీదుంటే... బీజేపీ మాత్రం ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. బీజేపీ నాయకత్వం చేరికల కోసం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నాయకత్వంలో ప్రత్యేకంగా కమిటీ వేసినా...ఎలాంటి ఉపయోగం లేకుండాపోయింది. మొదట్లో రెండు సమావేశాలు నిర్వహించిన ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ...ఆ తర్వాత అతిగతీ లేకుండా పోయింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఆశించిన ఈటల రాజేందర్...అది దక్కకపోవడంతో నిరాశలో మునిగి పోయారని టాక్ బలంగా వినిపిస్తోంది. కిషన్ రెడ్డి అధ్యక్షుడయ్యాక ఈటల రాజేందర్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి వాళ్లంతా పార్టీకి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని పార్టీ నేతలే చెవుళ్లు కొరుకుంటున్నారు. బండి సంజయ్ ను బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పించిన తర్వాత...బీజేపీలో మునుపటి దూకుడు లేదని సొంత పార్టీ చెబుతున్నారు. కొందరు బండిని తప్పించడాన్ని నిరసిస్తూ పార్టీకి రాంరాం చెప్పేశారు. కిషన్ రెడ్డి అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత...బీజేపీ వెనుకబడిపోయిందని నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీని ఆడుకోవాల్సిన నేతలే...సైలెంట్ అయ్యారన్న విమర్శలు వ్యక్తమ వుతున్నాయ్. వీలయినంత తర్వాత అభ్యర్థులను ప్రకటించాల్సిన కాషాయ పార్టీ నేతలు...సభలు, సమావేశాలతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శలు చేస్తున్నారు. ఇలా అయితే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన స్థాయిలో కూడా సీట్లు రావని కింది స్థాయి కేడర్ మండిపడుతోంది. అధికారంలోకి వస్తామని చెప్పిన నేతలే...ఇపుడు సైలెంట్ అవడంతో కేడర్ లోలోపల రగిలిపోతోంది. ఏం చేస్తారని భావిస్తే.. .ఇంకేదే జరుగుతోందని పళ్లు కొరుకు తున్నారట. మాజీ మంత్రి కృష్ణయాదవ్... కాషాయ జెండా కప్పుకునేందుకు రెడీ అయ్యారు. రెండు మూడు రోజుల్లో ఆయన బీజేపీలో చేరనున్నారు. అనుచరులతో సమావేశం నిర్వహించిన తర్వాత...బీజేపీలో చేరాలన్ననిర్ణయానికి వచ్చినట్లు ప్రకటించారు. గతంలో ప్రజల మధ్య ఉన్నానని... రాబోయే రోజుల్లోనూ ప్రజల మధ్యే ఉంటానన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం మచ్చ లేకుండా పరిపాలిస్తుందన్న క్రిష్ణయాదవ్... రాబోయే ఎన్నికల్లో అధిష్ఠానం నిర్ణయమే శిరసా వహిస్తానని వెల్లడించారు. బుధవారమే బీజేపీలో చేరేందుకు సిద్ధమైనా...పార్టీకి చెందిన అగ్రనేతలు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో చివరి నిమిషంలో చేరిక తాత్కాలికంగా వాయిదా పడింది. అంబర్ పేట అసెంబ్లీ నుంచి పోటీ చేయాలని క్రిష్ణ యాదవ్ భావిస్తున్నారు. అదే స్థానం నుంచి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి భార్య కావ్యను బరిలోకి దించాలని ఆ పార్టీ నేతలు వ్యూహాలు రచిస్తున్నారట. వేములవాడ అసెంబ్లీ టికెట్?కు తీవ్ర పోటీ నెలకొంది. కేంద్ర మాజీ మంత్రి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్ రావు బీజేపీలో చేరారు. మొన్నటి వరకు ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ వ్యవహారాలు చూసుకున్న ఆయన...ఇటీవలే బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వికాస్ రావు వేములవాడ టికెట్ కోరుతున్నారు. ఇదే నియోజకవర్గంపై మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ ఆశలు పెట్టుకున్నారు. వీరిద్దరితోపాటు బీజేపీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణతో పాటు మరికొందరు నేతలు...టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే టికెట్ విషయంలో ప్రస్తుతం తుల ఉమ, వికాస్ రావు మధ్యే పోటీ తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఇద్దరిలో ఎవరివైపు హైకమాండ్ మొగ్గు చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.ఇలా ప్రతి నియోజకవర్గంలో కూడా చాలా మంది ఆశిస్తున్న అయితే ఇలా? నియోజకవర్గాల్లో పోటీ అయితే ఉంది కానీ గెలిచే సత్తా ఉన్న నాయకుల కోసం బీజేపీ వేచి చూస్తోంది. అదే మిగతవారిని సందిగ్దంలో పడేస్తోంది.

# తుమ్మలను పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

బీఆర్ఎస్ పార్టీలో టిక్కెట్ లభించకపోవడంతో అసంతృప్తికి గురైన తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ లోని తుమ్మల నివాసంలో టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు మరికొంత మంది నేతలు వెళ్లి కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరే ఉద్దేశం ఉండటంతోనే వారిని తన నివాసానికి తుమ్మల ఆహ్వానించారన్న ప్రచారం జరుగుతోంది. రేవంత్ రెడ్డితో పాటు సీనియర్ కాంగ్రెస్ నేతలు సుదర్శన్ రెడ్డి, మల్లు రవి కూడా ఉన్నారు. వారందరినీ తమ్ముల నాగేశ్వరరావు శాలువాలతో సన్మానించారు. ఖమ్మం జిల్లా సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావు బలప్రదర్శన చేసినా బీఆర్ఎస్ హైకమండ్ పట్టించుకోవడం లేదు. వేములవాడ ఎమ్మెల్యేకు టిక్కెట్ నిరాకరించినా సలహాదారు పదవి ఇచ్చి సర్ది చెప్పారు. మహేందర్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు. ఇతర అసంతృప్త నేతల్ని బుజ్జగిస్తున్నారు. కానీ తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో ఉన్నా లేకపోయినా ఎలాంటి సమస్యా లేదన్నట్లుగా వ్యవహరిస్తూండటంతో.. ఇక పార్టీ మారడం ఖాయమన్న నిర్ణయానికి తుమ్మల అనుచరులు వచ్చారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించడంతో ఇక ఆ పార్టీలో చేరిక ఖాయమనుకుంటున్నారు. తుమ్మలకు రాజ్యసభ సీటుగానీ, ఎమ్మెల్సీ అవకాశంగానీ ఇస్తామని బీఆర్ఎస్ పెద్దలు బుజ్జగిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ల అయితే ఇదంతా నిజం కాదని, ఈ ప్రచారం బీఆర్ఎస్ గేమ్ ప్లాన్‌లో భాగమని తుమ్మల వర్గీయులు కొట్టి పారేస్తున్నారు. తుమ్మల బీఆర్ఎస్‌లో కొనసాగే ఆలోచనతో లేదంటున్నారు. బీఆర్ఎస్ కూడా తుమ్మల పార్టీ మారితే జరిగే నష్టంపై అంచనాలు వేస్తున్నదే తప్ప ఆయనతో మాట్లాడేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు కనిపించడం లేదని అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్?ఒక్క సీటే గెలిచిందని, ఇప్పుడు అంతకు మించిన నష్టం ఏమీ ఉండదని కేసీఆర్?భావిస్తున్నట్టు చర్చ సాగుతోంది. భద్రాద్రి జిల్లా ఎమ్మెల్యేలను.. అభ్యర్థులను కేసీఆర్ సమవేశానికి పిలిచారు కానీ.. తుమ్మలను పరిగణనలోకి తీసుకోలేదని అంటున్నారు. పాలేరు నుంచి పోటీ చేయాలన్న పట్టుదలతో తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. అయితే పాలేరు నుంచి పోటీకి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో ఖమ్మం సిటీ లేకపోతే.. కూకట్ పల్లి నుంచి తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేయవచ్చున్న ప్రచారం జరుగుతోంది. తుమ్మల నాగేశ్వరరావు తాన రాజకీయ జీవితంలో ఖమ్మం జిల్లా నుంచే రాజకీయాలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ వెళ్తారని ఆయన వర్గీయులు ఆనుకోవడం లేదు. ఖమ్మం నుంచే పోటీ చేస్తారని భావిస్తున్నారు.

# పొన్నాలకు బదులు ప్రతాపరెడ్డికేనా

**వరంగల్, సెప్టెంబర్ 1:**

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేతల్లో ఒకరైన పొన్నాల లక్ష్మయ్య రాజకీయ భవిష్యత్ గందరగోళంగా మారింది. గత ఎన్నికల్లోనే ఆయన బీసీ నినాదం, మాజీ పీసీసీ చీఫ్ ని అని చెప్పి ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తేనే టిక్కెట్ లభించింది. ఈ సారి ఆయనకు టిక్కెట్ ఇవ్వరని ప్రచారం జరుగుతూండటంతో.. ఆయన మరోసారి బీసీ వాదంతో ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. చివరికి ఆర్. కృష్ణయ్య లాంటి వారిని ఇంటికి పిలిచి హైకమాండ్ పై ఒత్తిడి తెస్తున్నారు. వైఎస్ హయాంలో కీలక మంత్రిగా , తెలంగాణ రాష్ట్ర తొలి పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య చక్రం తిప్పారు. కానీ ఇప్పుడు ఆయనకు కాంగ్రెస్ లో కనీస పలుకుబడి లేకుండా పోయింది. సొంత నియోజకవర్గం జనగామలో కనీస ఆదరణ లేకుండా పోయింది. జనగామలో తన ప్రాతినిధ్యం, ఉనికి కోసం తాపత్రయపడుతున్నారు. పొన్నాల లక్ష్మయ్య తన రాజకీయ రంగ ప్రవేశం సొంతూరు ఖిలాషాపూరు ఉన్న జనగామ నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. ప్రస్తుతం ఆ గ్రామం స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోకి వెళ్ళింది. అది రిజర్వుడు నియోజకవర్గం కావడంతో జనగామ నుంచే రాజకీయాలు చేస్తున్నారు. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా పోటీచేసి, సీపీఎం అభ్యర్థి ఏసిరెడ్డి నర్సింహారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. 1989 ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి చారగొండ రాజిరెడ్డిని ఓడించి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. పొన్నాల తిరిగి 1999, 2004, 2009 ఎన్నికల్లో గెలుపొందారు. నేదుమల్లి జనార్ధన్ రెడ్డి, వైఎస్ మంత్రివర్గాల్లో మంత్రిగా పనిచేశారు. వైఎస్ హయాంలో భారీనీటి పారుదల శాఖ మంత్రిగా వెలుగొందారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎదురులేని నాయకునిగా చక్రం తిప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీసీ నేతగా కాంగ్రెస్ అధిష్టానం తొలి పీసీసీ చీఫ్ గా పొన్నాలను నియమించింది. అందివచ్చిన అవకాశాన్ని కాపాడుకుని, నాయకత్వ పటిమను ప్రదర్శించడంలో విఫలమయ్యారనే విమర్శలున్నాయి. పొన్నాల ఆధ్వర్యంలో జరిగిన 2014 ఎన్నికల్లో పార్టీ ఓటమిచెందడమే కాకుండా, తాను ప్రాతినిధ్యం వహించిన జనగామలో పరాజయం పాలయ్యారు. పొన్నాల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దిగజారిపోవండతో కాంగ్రెస్ అధిష్టానం పొన్నాలను పీసీసీ చీఫ్ నుంచి తప్పించింది. ఉత్తమ్ కుమార్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి పొన్నాల ప్రభ మసకబారుతూ వచ్చింది. 2018 ఎన్నికల్లో పొన్నాలకు జనగామ టికెట్ చివరి నిమిషంలో కేటాయించారు. ఈ ఎన్నికల్లో ఆయనకు పోటీచేసే అవకాశం వస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఒక దశలో ఈ సీటు టీజేఎస్ అధ్యక్షుడు కోదండరామ్ కు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. ఆఖరి సమయంలో టికెట్ ఇవ్వడంతో మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి ముత్తిరెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు పొన్నాల వరుసగా రెండు సార్లు ఓటమి చెందడంతో పాటు వివిధ కారణాల వల్ల జనగామకు దూరమయ్యారు. ఎప్పుడో ఓ సారి కనిపించేవారు. దీంతో బీఆర్ఎస్ నేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి తన పలుకుబడి పెంచుకుంటూ వచ్చారు. ఇటీవల కొమ్మూరిని డీసీసీ అధ్యక్షుడిగా నియమించడంతో పొన్నాల జీర్ణించుకోలేక పోయారు. తన టిక్కెట్ కు కూడా ఎసరు పెడతారేమోనని ఆయన కంగారు పడుతున్నారు. కీలకమైన ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో సైతం పొన్నాలకు స్థానం దక్కలేదు. అందుకే బీసీలకు బీసీలకు తగినన్ని స్థానాలు కేటాయించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఆర్. కృష్ణయ్య వంటి వారి మద్దతుతో ప్రయత్నిస్తున్నారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం కేసు

## నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**విజయవాడ**

కృష్ణా జిల్లా కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ పరిధిలో దోమల గుంది గ్రామంలో మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో నిందితుడికి శుక్రవారం నాడు మచిలీపట్నం స్పెషల్ ఫోక్సో కోర్టు యావజ్జీవ జైలు శిక్ష, 10 వేల రూపాయల జరిమానా విధించింది. కేసు వివరాల్లోకి వెళితే 2019 సంవత్సరంలో కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ ఎలరిధిలోని దోమల గొంది గ్రామానికి చెందిన మైనర్ బాలిక అదే గ్రామానికి చెందిన నిందితుడు పెద్ద అత్యాచారానికి పాల్పండ్డాడు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ పూర్తి చేపారు. కేసును విచారించిన జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష ,10,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్ సింగిల్ ఏక్ దమ్ సెప్టెంబర్ 5న విడుదల



టైగర్ నాగేశ్వరరావు సూపర్ ఎంటర్‌టైనింగ్, ఎనర్జిటిక్ అవతార్ ని పెప్పీ నంబర్ లో చూడటానికి సిద్ధంగా ఉండండి. మాస్ మహారాజా రవితేజ నటించిన ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ప్రమోషన్‌లు మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఫస్ట్ సింగిల్ ఏక్ దమ్ ఏక్ దమ్ సెప్టెంబర్ 5న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ, నూపూర్ సనన్ రెట్రో అవతార్‌లలో కనిపించడం ఆకట్టుకుంది. నుపుర్ తన చేతుల్లో పుస్తకాలు పట్టుకుని కాలేజీ విద్యార్థినిగా కనిపిస్తుంది. రవితేజ ఆమెను ఆటపట్టించడం, బ్యాక్‌గ్రౌండ్‌లో డాన్సర్‌లను కూడా గమనించవచ్చు. జివి ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కి వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. టైగర్ దండయాత్ర గ్లింప్స్ కి అద్భుతమైన స్పందన లభించింది. వరుసగా పాన్ ఇండియా బ్లాక్ బస్టర్స్ ది కాశ్మీర్ ఫైల్స్ , కార్తికేయ 2 చిత్రాలను రూపొందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈ చిత్రంలో గాయత్రి భరద్వాజ్ మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు.

రవితేజ కెరీర్ లో అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కించిన చిత్రం టైగర్ నాగేశ్వరరావు'. కథకు యూనివర్సల్ అప్పీల్ ఉన్నందున మేకర్స్ దీనిని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ మదీ ఐఎస్‌సి, సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. శ్రీకాంత్ విస్సా డైలాగ్ రైటర్ కాగా, మయాంక్ సింఘానియా సహ నిర్మాత. దసరా కానుకగా ఈ చిత్రాన్ని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నారు.

తారాగణం: రవితేజ, నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్, రేణు దేశాయ్, అనుపమ్ ఖేర్ తదితరులు

# అక్టోబర్ 6న థియేటర్స్ లో గ్రాండ్ రిలీజ్ కు రెడీ అవుతున్న "రాక్షస కావ్యం"



అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "రాక్షస కావ్యం". ఈ చిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్స్ లో దాము రెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. నవీన్ రెడ్డి, వసుందర దేవి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. "రాక్షస కావ్యం" చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. అక్టోబర్ 6న "రాక్షస కావ్యం" సినిమాను గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ చేయబోతున్నట్లు తెలిపారు.

ఇప్పటికే "రాక్షస కావ్యం" సినిమా నుంచి రిలీజ్ చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. గత వారం విడుదల చేసిన విలన్స్ ఆంథెమ్ సాంగ్ ఇన్ స్టంట్ హిట్ అయ్యింది. మైథాలజీని నేటి సామాజిక పరిస్థితులకు అన్వయించి తెరకెక్కించిన ఒక కొత్త తరహా సినిమాగా "రాక్షస కావ్యం" ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. థియేటర్స్ లో ఈ సినిమాను చూడాలనే క్రేజ్ సినీప్రియుల్లో ఏర్పడుతోంది.

నటీనటులు - అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి, యాదమ్మ రాజు, శివరాత్రి రాజు, ప్రవీణ్ దాచరం, కోట సందీప్, విజయ్ అంబయ్య, వినయ్ కుమార్ పర్రి తదితరులు

# తురమ్ ఖాన్ లు" గ్రాండ్ ప్రీ రిలీజ్



స్టార్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై ఎండీ. ఆసిఫ్ జానీ నిర్మాతగా, శివకళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన తురుమ్ ఖాన్ లు చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆగస్టు 31 న ాఎమి కాలేజ్ సికింద్రాబాద్ లో ఘనంగా జరిగింది. అత్యంత వైభవంగా జరిగిన ఈ ఈవెంట్ కు రీల్ అండ్ రియల్ హీరో బాలీవుడ్ స్టార్ సోనూ సూద్ ముఖ్య అతిథిగా వచ్చి మరింత సందడి నెలకొల్పారు. వెండితెర హీరో సోనూ సూద్ చీఫ్ గెస్ట్ గా, అంబర్పేట్ శంకర్, చీకోటి ప్రవీణ్, చిన్న శ్రీశైలమ్ యాదవ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పల్లెటూరు రివెంజ్ కామెడీ జానర్ లో మొదటి సారి మహబూబ్ నగర్ స్లాంగ్ లో తెరకెక్కక్కించిన ఈ చిత్రం అన్ని పనులను ముగించుకొని ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 8వ తేదీన విడుదలకు రంగం సిద్ధం అయ్యింది.

ఈ సందర్భంగా టాలీవుడ్ నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ ముందుగా చిన్న సినిమా అని తెలిసి.. నేనున్నా అంటూ ముందుకు వచ్చిన బాలీవుడ్ స్టార్ సోనూ సూద్ కు ధన్యవాదాలు తెలిపారు. చిన్న సినిమాను విడుదల చేయడం ఈ రోజుల్లో ఎంతో కష్టంతో కూడుకున్న పని అయినప్పటికీ, ప్రొడ్యూసర్ ఎండి ఆసిఫ్ జానీ సాహసించి ముందుకు వచ్చారని పేర్కొన్నారు. కొత్త దర్శకుడు అయినప్పటికీ ఎంతో పరిణితితో.. సినిమాను ఆద్యంతం ఆసక్తికరంగా తీర్చిదిద్దాడని డైరెక్టర్ శివ కళ్యాణ్ ను ప్రశంసించారు. కొత్త వాళ్లతో సినిమా తీయడం ఎంతో ప్రయాసతో కూడుకున్న పని అయినప్పటికీ, ఆ పనిని విజయవంతంగా శివ కళ్యాణ్ నిర్వర్తించాడని ఈ సినిమా ఘనవిజయం సాధిస్తుందని నిర్మాత బెక్కం వేణుగోపాల్ వెల్లడించారు.

"తురుమ్ ఖాన్ లు" హీరో శ్రీరామ్ నిమ్మల మాట్లాడుతూ.. తను పదవ తరగతిలో ఉన్నప్పుడు అరుంధతి సినిమా చూసి 103 జ్వరంతో హాస్పటల్ బెడ్ పై ఉన్నట్లు గుర్తు చేసుకున్నారు. అలా సోనూ సూద్ ను చూసి భయపడిన తాను ఈరోజు ఆయన పక్కనే నిలబడి మాట్లాడడం తనకెంతో ఆనందమని, తాను హీరోగా పని చేసిన "తురుమ్ ఖాన్ లు" చిత్రానికి ముఖ్యఅతిథిగా వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోనూ సూద్ గురించి ఏం చెప్పినా తక్కువే అని, ఆయన "రియల్ తురుంఖాన్ ఆఫ్ ఇండియా" గా అభివర్ణించారు. ఇక తన లైఫ్ లో వాళ్ల నాన్న, తన ఫ్రెండ్ బబ్లూ, ఈ సినిమా డైరెక్టర్ శివ కళ్యాణ్ ఈ ముగ్గురు ఎంతో ప్రాధాన్యత వహించారని పేర్కొన్నారు. సినిమాలో స్టార్ క్యారెక్టర్ లేకపోయినా, అందరూ కొత్తవాళ్ళైనా సరే రెండున్నర గంటలసేపు ప్రేక్షకులను కచ్చితంగా నవ్విస్తుందని, అలానే డైరెక్టర్ శివ కళ్యాణ్ తెరకెక్కించారని నమ్మకం వ్యక్తం చేశారు. సినిమా నిర్మాత ఆసిఫ్ జానీ గురించి మాట్లాడుతూ.. ఆయన ఎంతో ఇష్టపడి ఎన్ని కష్టాలు వచ్చినా ఒక్కడే తన భుజాలపైన సినిమాను మోసాడని కొనియాడారు. అలాగే తనతో పాటు యాక్టింగ్ చేసిన కో యాక్టర్స్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

# ప్రేమదేశపు యువరాణి ప్రీ రిలీజ్



యామిన్ రాజ్, విరాట్ కార్తిక్, ప్రియాంక రేవ్రి కీలక పాత్రధారులుగా పవన్ కల్యాణ్ వీరాభిమాని అయిన సాయి సునీల్ నిమ్మల దర్శకత్వం వహించిన చిత్రం 'ప్రేమదేశపు యువరాణి'. ఏజీఈ క్రియేషన్స్. ఎస్2మెచ్2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మించిన ఈ చిత్రం పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ వేడుకలో హీరో అరవింద్ కృష్ణ, శివారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

అరవింద్ కృష్ణ మాట్లాడుతూ "యామిన్ రాజ్, నేను కలిసి ఓ సిరీస్ చేశాం. తను ప్రతిభ ఉన్న నటుడు. ఈ సినిమాలో కూడా చక్కని నటన కనబర్చి ఉంటాడని నమ్ముతున్నా. టైటిల్, ట్రైలర్ నాకు బాగా నచ్చాయి. ట్రైలర్ చూశాక టైటిల్‌కు, ట్రైలర్‌కు సంబంధం లేదే అన్నట్లు అనిపించింది. అయితే ఆ ట్విస్ట్ ఏంటనేది తెరపై చూస్తేనే తెలుస్తుంది. అజయ్ పట్నాయక్ అద్భుతమైన సంగీతం అందించారు. ఆర్‌పీ, పట్నాయక్, సునీత గారు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. అవుట్‌పుట్ నేను చూశా. చాలా థ్రిల్ అయ్యాను. ఎమోషన్స్ ఆకట్టుకున్నాయి. దర్శకుడు ప్రతిభకు నేను ఫిదా అయ్యాను. భవిష్యత్తులో ఆయనతో సినిమా చేయాలనుకుంటున్నా" అని అన్నారు.

శివారెడ్డి మాట్లాడుతూ "సినిమా టైటిల్ పాజిటివ్‌గా ఉంది. సినిమాలో పాటలు ట్రైలర్ ఆకట్టుకునేలా అద్భుతంగా ఉన్నాయి. వినూత్న కథతో కొత్త టీమ్ చేసిన ఈ చిత్రం సక్సెస్ కావాలి" అని శివారెడ్డి చెప్పారు.

దర్శకుడు సాయి సునీల్ నిమ్మల మాట్లాడుతూ "ఎంతో కష్టపడితే దర్శకుడిగా నాకీ అవకాశం వచ్చింది. వారి కోసం కష్టపడి ఈ సినిమా చేశా. బ్లాక్‌బస్టర్ అయిందా లేదా అన్నది కాదు.. నిర్మాతకు డబ్బులు వస్తే అదే పెద్ద సక్సెస్. కొత్త జానర్ కథతో సినిమా చేశారు. నా టీమ్ ఎంతో కష్టపడ్డారు. పవన్‌కల్యాణ్ గారి మీదున్న అభిమానంతో ఆయన పుట్టినరోజున సినిమాను విడుదల చేస్తున్నాం" అని అన్నారు.

హీరోయిన్ ప్రియాంక మాట్లాడుతూ "సినిమాకు కథే ప్రాణం. దర్శకుడు బలమైన ప్రేమకథతో ఈ సినిమా తీశారు. ఇందులో ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్, డ్రామా అన్ని ఉన్నాయి. హీరోయిన్‌గా నా తొలి చిత్రమిది. హిట్ అవుతుందనే నమ్మకం ఉంది" అని అన్నారు.

యామిన్ రాజ్ మాట్లాడుతూ "వ్యాపారం కోసం హైదరాబాద్ వచ్చిన నాకు హీరోగా అవకాశం వచ్చింది. మంచి టీమ్‌తో సినిమా చేశాం. నిర్మాతల సహకారం మరువలేనిది" అని అన్నారు.

నటీనటులుమెహబూబ్ బాషా, హరికృష్ణ, యోగి కద్రి, రఘు, సునీత, మనోహర్, పవన్ ముత్యాల, రాజారెడ్డి, సందీప్, స్రవంతి, బండ సాయి, బక్క సాయి, ప్రత్యూష, గోపీనాయుడు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950